





వరంగల్ ప్రభాత వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 26, ఆగష్టు 2025 16 పేజీలు


# మాకెందుకు ఈ శోష







## ఆదివాసి బిడ్డలమనేగా..

### పది రూపాయల వడ్డీలతో బతుకు భారంగా మారిన గిరిజన ఇసుక సొసైటీలు

- ఇసుక బిల్లుల కోసం గిరిజన సొసైటీలు ఎదురుచూపు
- గిరిజన ఇసుక సొసైటీల బిల్లుల చెల్లింపులో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- ఏళ్ల తరబడి పెండింగులో సొసైటీల ఇసుక బిల్లులు
- గత ప్రభుత్వ విధానాలు పాటిస్తున్న ప్రజా ప్రభుత్వం
- ప్రతి 15 రోజులకొకసారి బిల్లులు చెల్లిస్తామని హామీ
- ఇచ్చిన హామీని విస్మరించిన అధికార పార్టీ
- ప్రజా ప్రభుత్వంలో గిరిజన సొసైటీలకి తప్పని బంగపాటు
- ఏజెన్సీ ప్రాంతంలో సహజ వనరుల దోపిడి
- వినియోగదారుడు చెల్లించే ఇసుక సొమ్ములు ఎవరికి ఖజానాలోకి
- డబ్బు నేరుగా గిరిజన సొసైటీల ఖాతాలో జమ చేయాలని ఆందోళన

2 లో..

ఆదివాసీల స్వయం నిర్ణయాధికార ఆశలు ఆవిరైయిపోతున్నాయి. ఆదివాసీల ఆర్థిక సాధికారత కోసం తెచ్చిన ఇసుకపాలసి అపహాస్యం అవుతోంది. ఏళ్ల తరబడి ఇసుక బిల్లులు చెల్లించక పోవడంతో గిరిజనుల్లో రోజు రోజుకి ఆందోళన వ్యక్తమవుతుంది. పెసా చట్టం ప్రకారం 50 శాతం వాటా అదివాసిలకే చెందాలనే నిబంధనని ప్రభుత్వం తుంగలో తొక్కింది.గత ప్రభుత్వం గిరిజన ఇసుక సొసైటీల బిల్లులు చెల్లింపులో మొరాయిస్తే ఈ ప్రభుత్వం ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లిస్తామంటూ, మాటలు చెప్పి రెండేళ్ల అయినా బిల్లులు చెల్లించక పోవడంతో గిరిజన సొసైటీలు ఆందోళన చెందుతున్నాయి.గిరిజన సొసైటీల ఇసుక బిల్లుల జాప్యం పై ప్రభాత వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

# భారమైన భద్రత



- ఆరు మాసాలుగా నిల్వ ఉన్న దొడ్డు బియ్యం
- పురుగులు పడుతున్న వైనం
- ఆదేశాలకై ఎదురుచూపులు
- దొడ్డు బియ్యం భద్రపరిచేందుకు ఇబ్బంది పడుతున్న డీలర్లు

2వ పేజీలో...

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పేద ప్రజల సంక్షేమం దృశ్య ఏళ్ల తరబడి చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నారు. మొదటినుంచి దొడ్డు బియ్యాన్ని ప్రజలకు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించారు. ఆ తర్వాత రూపాయికి కిలో బియ్యం అందించారు. దొడ్డు బియ్యంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.

## గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీ లు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు.

2వ పేజీలో...

# భారమైన భద్రత

## ఆరు మాసాలుగా నిల్వ ఉన్న దొడ్డు బియ్యం

## పురుగులు పడుతున్న వైనం

## ఆదేశాలకై ఎదురుచూపులు

## దొడ్డు బియ్యం భద్రపరిచేందుకు ఇబ్బంది పడుతున్న డీలర్లు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పేద ప్రజల సంక్షేమం దృశ్య ఏళ్ల తరబడి చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నారు. మొదటినుంచి దొడ్డు బియ్యాన్ని ప్రజలకు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించారు. ఆ తర్వాత రూపాయికి కిలో బియ్యం అందించారు. దొడ్డు బియ్యంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. గురుకుల పాఠశాలలకు, సంక్షేమ వసతి గృహాలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండడంతో విద్యార్థులకు అన్నం మింగుడు పడటం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిమిత్తం కూడా దొడ్డు బియ్యాన్ని సరఫరా చేశారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దొడ్డు బియ్యం తో తయారు చేసిన అన్నం తినేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపలేదు. అంతేకాకుండా దొడ్డు బియ్యము బ్లాక్ మార్కెట్‌కు కూడా తరలింది. మధ్య దళారీలకు దొడ్డు బియ్యం వ్యాపారం ఎంతగానో ఉపయోగపడింది. ఈ బియ్యం వ్యాపారం కొంతమందిని ధనవంతులుగా మార్చగా మరి కొంతమంది కేసులపాలై నానా అవస్థలు పడ్డారు. దొడ్డు బియ్యం పంపిణీ పక్కదారి పడుతుందని, పేద ప్రజలకు ఆశించిన ప్రయోజనం కలగడం లేదని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. మార్చి 30న ఉగాది పర్వదినం సందర్భంగా హుజూర్ నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ ప్రారంభిం చారు. ఏప్రిల్ మాసం నుండి పేద ప్రజలకు రేషన్ కార్డులు కలిగిన వారికి సన్నబియ్యాన్ని అందజేస్తున్నారు. అంతకు ముందు ఉన్న దొడ్డు బియ్యాన్ని పక్కనపెట్టి డీలర్లు నిల్వ ఉంచారు. ప్రతి నెల వస్తున్న సన్నబియ్యాన్ని మాత్రం ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీకి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది. ప్రతి ఒక్క రూ హర్షం వ్యక్తం చేస్తూ సన్నబియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా పొందుతూ మూడు పూటలా కడుపునిండా అన్నం తింటున్నారు. అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను కూడా ప్రభుత్వము పంపిణీ చేసింది. జూలై 14న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. వారికి కూడా సన్న బియ్యం పంపిణీ తో పాటు ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో ఇప్పటికీ రేషన్ కార్డులను అర్హులందరూ పొందుతున్నారు. సన్నబియ్యం అందుకుంటూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటున్నారు. ఈ రెండు కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అయితే దొడ్డు బియ్యం మాత్రం భద్రపరచాలంటే ఆరు మాసాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చౌక ధరల దుకాణాల డీలర్లకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో దొడ్డు బియ్యాన్ని ఏప్రిల్ మాసం నుండి నేటి వరకు డీలర్లు భద్రపరుస్తూ వస్తున్నారు. దీంతో పురుగులు పడుతున్నట్లు డీలర్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బియ్యం ముక్క వాసన కూడా వస్తున్నాయి. కొన్నిచోట్ల డీలర్లకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో వర్షాలకు దొడ్డు బియ్యం తడిసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎంతకాలం దొడ్డు బియ్యాన్ని నిల్వ ఉంచాలో అర్థం కాని పరిస్థితి డీలర్లకు నెలకొంది. దొడ్డు బియ్యంలో పోర్టు ఫైడు రైసు కలపడంతో పురుగులు పట్టి తుట్టెలు కడుతున్నాయి. కొన్నిచోట్ల ఎలుకలు కూడా తింటున్నాయి. అంతేకాకుండా ఎంఎల్ఎస్ పాయింట్లలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం పరిస్థితి కూడా అదే విధంగా తయారైంది. ప్రతి చౌక ధరల దుకాణంలో కొంత మొత్తంలో దొడ్డు బియ్యము నిల్వలు ఉన్నట్లు స్పష్ట మవుతుంది. నిల్వ ఉన్న దొడ్డు బియ్యానికి పురుగులు పడుతు న్నట్లు డీలర్లు భద్రపరచటము భారమవుతుందని తమ దృష్టికి వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కానీ ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు దొడ్డు బియ్యాన్ని జాగ్రత్త పరచాల్సిన బాధ్యత డీలర్ల దేనని అధికారులు అంటున్నారు. డీలర్లు మాత్రమే తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతము గురుకుల హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యాన్ని అందజేస్తుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి కూడా మంచి స్పందన వచ్చింది.

# గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించారు. పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలకు వైద్యులు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. హై రిస్క్ కేసులకు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేలా వైద్యులు సలహాలు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ్మ, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వడ్డీల వలలో గిరిజన ఇసుక సొసైటీలు విలవిల

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

ఆదివాసీల స్వయం నిర్ణయాధికార ఆశలు ఆవిరైయిపోతున్నాయి. ఆదివాసీల ఆర్థిక సాధికారత కోసం తెచ్చిన ఇసుకపాలసి అపహాస్యం అవుతోంది. ఏళ్ల తరబడి ఇసుక బిల్లులు చెల్లించక పోవడంతో గిరిజనుల్లో రోజు రోజుకి ఆందోళన వ్యక్తమవుతుంది. పెసా చట్టం ప్రకారం 50 శాతం వాటా అదివాసిలకే చెందాలనే నిబంధనని ప్రభుత్వం తుంగలో తొక్కింది.గత ప్రభుత్వం గిరిజన ఇసుక సొసైటీల బిల్లులు చెల్లింపులో మొరాయిస్తే ఈ ప్రభుత్వం ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లిస్తామంటూ, మాటలు చెప్పి రెండేళ్లు అయినా బిల్లులు చెల్లించక పోవడంతో గిరిజన సొసైటీలు ఆందోళన చెందుతున్నాయి.గిరిజన సొసైటీల ఇసుక బిల్లుల జాప్యం పై ప్రభాత వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

### ఏళ్లుగా ఇసుక బిల్లుల కోసం గిరిజన సొసైటీల ఎదురు చూపు..

గోదావరిలో ఇసుక తీయడం ద్వారా స్వయం ఉపాధి కల్పించి గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పెసా చట్టం వెసులుబాటు కల్పించింది. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థకు ఏటా ఇసుక ద్వారా వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరు తున్నా అదంతా రాష్ట్ర ఖజానాకు చేరుతోంది. దీంతో టీజీఎండీసీ ఖాతా ఎప్పటికప్పుడు ఖాళీ అవుతోంది. ఫలితంగా ఇసుక వెలికితీస్తున్న గిరిజన పరస్పర సహకార సంఘాలకు చెల్లించాల్సిన కోట్ల రుపాయలు బకాయిలు పేరుకుపోతున్నాయి. సంవత్సరాల తరబడి బిల్లులు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది...

### బకాయిల చెల్లింపుల్లో జాప్యం...

ఏళ్ల తరబడి ఇసుక బిల్లులు ప్రభుత్వం చెల్లించక పోవడంతో ఆదివాసీలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యం నీరుగారిపోతోంది. ఇసుక బిల్లులు ఎప్పటికప్పుడు ఇసుక సహకార సంఘాలకు చెల్లించక పోవడంతో ఆదివాసులు ఆర్థికంగా నలిగిపోతున్నారు.ఇసుక నిర్వహణకు బయట వడ్డీకి తెచ్చిన కోట్ల రూపాయలు అప్పుల భారం ఆదివాసీల నెత్తిన పడడంతో ఆర్థికంగా చితికి పోతున్నామని ఇసుక పరస్పర సహకార సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. 2020 నుండి 2025 వరకు ఐదేళ్లు ఇసుక బిల్లులు చెల్లించక పోవడంతో ఆదివాసీలు ప్రభుత్వం పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఏడాదికి 700 కోట్లు ప్రభుత్వ ఖాతాకు..

గిరిజన ఇసుక సహకార సంఘాల ద్వారా నేరుగా ప్రభుత్వానికి ఆన్లైన్ ద్వారా సుమారు ఏటా ఏడు వందల కోట్ల రూపాయలు వస్తోందని తెలుస్తోంది. సహకార సంఘాలు ఏడాదికి ఒక కోటి క్యూబిక్ మీటర్ల ఇసుకను బయటకు తీస్తే వినియోగదారులు నేరుగా ఆన్లైన్ ప్రక్రియ ద్వారా డబ్బులు చెల్లించి ఇసుక తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే టీజీఎండిసి ఖాతా ద్వారా నిధులన్నీ ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది అని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులు చెప్తున్నారు.

### గిరిజనుల సొమ్మును ఖర్చు చేస్తున్న ప్రభుత్వం..

2020 నుండి 2025 వరకు సుమారు 400 కోట్ల రూపాయలు గిరిజన సహకార సంఘాలకు చెల్లించాల్సి ఉందని గిరిజన సొసైటీలు పేర్కొంటున్నాయు.బిల్లుల కోసం తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తీరగాల్సి వస్తోందని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గోదావరి నుండి ఇసుకను ఎన్నో అష్ట కష్టాలకు ఓర్చి ఒడ్డున చేర్చితే డబ్బులు చెల్లించడం లేదని,తమకు రావాల్సిన డబ్బంతా ప్రభుత్వమే వాడుకొంటోందని ఆదివాసులు మండిపడుతున్నారు..

### 2023 నుండి మాత్రమే చెల్లించాలి..

బిఆర్ఎస్ ప్రభుత్వం హయాం నుండి ఇసుక డబ్బుల విషయంలో దగా పడుతున్నామని ఆదివాసులు తెలుపుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న బిల్లులు రావడం లేదని ఆదివాసులు వాపోతున్నారు.గత ప్రభుత్వం 2020 నుండి బిల్లులు ఇవ్వకుండా ఆపినట్టు ఆందోళన చెందుతున్నారు.అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం అయినా బిల్లులు సక్రమంగా చెల్లిస్తుందేమో అని ఆశ పడ్డ ఆదివాసీలకు బంగపాటు తప్పలేదని వాపోతున్నారు.గత ప్రభుత్వం కంటే మేము ఏమి తక్కువ కాదన్నట్టుగా బిల్లుల చెల్లింపుల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆదివాసీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.2023 నుండి మాత్రమే బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులతో చెప్పినట్టు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.ఇదే జరిగితే ఆదివాసీలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆదివాసీ సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి..

### ఇసుక తీసుకెళ్లాకుండా అడ్డుకుంటాం...

2020 నుండి 2025 వరకు ఇసుక బకాయిలు చెల్లించక పోవడంతో తాము అప్పుల పాలై ఆర్థికంగా చితికి పోతున్నాం అని ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తమ బిల్లులు చెల్లించకపోతే ఇసుక క్వారీల నుండి ఒక్క ఇసుక రేణువు కూడా తీసుకెళ్లకుండా ఆదివాసీలు అంత అడ్డుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో బకాయిలు చెల్లించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో అన్ని సహకార సంఘాలు హైదరాబాద్ లో ఇందిరా పార్క్ ధర్నా కూడా నిర్వహించినట్టు ఆదివాసీలు తెలుపుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బిల్లులు చెల్లిస్తే ఆదివాసీలను ఆర్థికంగా ఆదుకున్నట్టు అవుతోందని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు...

### పది రూపాయలు వడ్డీకి తెచ్చి ఇసుక క్వారీ నిర్వహించినం



ఇసుక సొసైటీలు ఏర్పాటు చేసుకొని గోదావరి నది నుండి ఎన్నో ఇబ్బందులు పడి ఇసుక ఇసుక ఒడ్డుకు చేర్చినం. బయట పది రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చి ఇసుక క్వారీ నిర్వహించినం. 2020 నుండి ఇప్పటి వరకు మాకు రావాల్సిన ఇసుక బిల్లులు రాలేదు. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగిన బిల్లులు మంజూరు చేయడం లేదు. ప్రభుత్వం ఇసుక బిల్లులు మంజూరు చేయకపోతే ఈ ప్రాంతం నుండి ఒక్క ఇసుక రేణువు కూడా వెళ్లకుండా అన్ని ఇసుక సంఘాలు కలిసి అడ్డుకుంటాం..

ఆదివాసీ ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం

### గిరిజనప్రాంత వనరులన్ని ప్రభుత్వాలు దోచుకుంటున్నాయి.



ప్రభుత్వాలు గిరిజన ప్రాంత వనరులన్నీ దోచు కుంటున్నాయి. పెసా చట్టం ప్రకారం సహజ సంపద పైన గిరిజనులు సహజమైన అధికారాలు కలిగి ఉన్నారు. గత ప్రభుత్వం ఆదివాసీలను పదేళ్లుగా దోపిడీ చేసింది.ప్రజా ప్రభుత్వం నేడు అదే విధానాన్ని కొనసాగిస్తోంది. వినియోగదారుడు చెల్లించే డబ్బు నేరుగా సంబంధిత ఖాతాలో జమ కావాలి. జమకాక పోవడం వల్లనే ప్రభుత్వం తన అవసరాలకు వాడుకొంటోంది. ఈ ప్రాంతం నుండి ఇసుక వెళ్లకుండా అడ్డుకుంటాం.ఆదివాసీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

కుంజ.మహేష్, ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు.

**NAME CHANGE:**

I, **JANGIDI HANSIKA, D/o Jangidi Saraiah**, Village of Edlapally, Malharrao Mandal, Jayashankar Bhupalpally District, Telangana State, Pin Code. 505504 Have Changed My Name to **JANGIDI TEJASHWINI** for all future Purpose.

# అయ్యప్ప దేవాలయం మాస ఉత్తర నక్షత్రంలో దివ్యపడిపూజ

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణ సమీపంలో ఎనిమిదవ మాస ఉత్తరా నక్షత్రంలో దివ్య పడిపూజ కార్యక్రమాన్ని దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరకొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు.. అనంతరం వారు మాట్లాడుతూ మాస ఉత్తరా నక్షత్రంలో 8వ సారి పడిపూజ నిర్వహించగా అర్చకులు దేవిష్ మిశ్రా బృందం పూజ నిర్వహణలో పదునెట్టాంబడి ఆశ్రమంపై దత్తాత్రేయ స్వామి అయ్యప్ప స్వామి మహా లక్ష్మీ అమ్మవారు విగ్రహాలకి పడిపూజ దాతలచే జ్యోతి ప్రజ్వలన పసుపు కుంకుమ పుష్పాలు సమర్పించగా18 కళాశాలపై సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించగా గర్భగుడిలో స్వామివారి విగ్రహాన్ని దాతలు శిరస్సు పై ధరించి శరణు ఘోష కీర్తనలచే పాలు పెరుగు తేనె పంచామృతం చందనం విభూది లచే అభిషేకాలు చేయగా అలంకార ప్రియుడిగా



చేసి నైవేద్యం స్వామివారికి సమర్పిస్తూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా దాతలకు శాలువా తీర్థ ప్రసాదాలచే ఘనంగా సన్మానించగా ఆలయం నూతన నిర్మాణ అభివృద్ధిలో భక్తులకు విశాలమైన పలు వసతులు కల్పిస్తూనందు స్వచ్ఛందంగా సేవా నిర్ణయంలో ఆలయ కమిటీ వేగవంతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి యిరుకుల్లా వీరలింగం వంగేటి గోవర్ధన్ భూపతి లక్ష్మీ నారాయణ బండారి శ్రావణ్ పాలకుర్తి శ్రీనివాస్ అనంతుల రామ నారాయణ బండారుపల్లి చెంచారావు దొడ్డ వేణు మనోహర్ మల్యాల రాజు ప్రవీణ్ తుమ్మల పెల్లి సురేందర్ శింగిరి కొండ వేణుగోపాల్ సురేష్ మద్దేనపేల్లి సత్యనారాయణ గంధం నరేందర్ పబ్బా శ్రీనివాస్ ఆకుల ప్రభాకర్ మాలే రాజేష్ రవి సరీష్ బాదం ప్రవీణ్ వెంకట్రాజ్యం సత్తెమ్మ స్వామి శెట్టి శ్రీదేవి ప్రభాకర్ చల్లా కరుణాకర్ గంధం విజేందర్ దేవుని పద్మజా శంకర్ పెరిక కరుణ గంగిశెట్టి విజయలక్ష్మి శ్రీనివాస్ అర్చకులు దేవిష్ మిశ్రా గురుస్వాములు గందే సంజీవ రావు రమేష్ యాదగిరి శ్రీను నాగరాజు కళ్యాణ రాముడి గాణబృందం ఆలయ గుమస్తా దేశిరాము పలు గ్రామాల భక్తులు దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మహిళలు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పాలి

నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త



కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ది పెప్పడానికి సిద్ధంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాజు ఆధ్వర్యంలో 18 మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు,ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్,బత్తిని కుమారస్వామి గౌడ్,సింగిరెడ్డి యాదగిరి,భూక్యా మైభూ,మండల కార్యదర్శి మర్రి నాగరాజు,ఓబీసీ మోర్చా మండల నాయకులు ములుక రాజేష్,యువ మోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ,సీనియర్ నాయకులు, మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు కత్తి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు ఎల్లప్పుడూ ఐక్యతను చాటుకోవాలని అన్నారు పాపన్న గౌడ్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలన్నారు. మేడి ప్రభాకర్ గౌడ్, బుర్ర సుదర్శన్ గౌడ్, మేడి సాయిలు గౌడ్, బత్తిని సాంబయ్య గౌడ్, బండపల్లి సోమయ్య గౌడ్, పల్లె వెంకన్న, గౌడ్ మేడి సాయి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం పంపిణీ చేశారు. గ్రామ నివాసి అయిన మహమ్మద్ జానూమియా ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అతనికి 14 వేలు మంజూరయ్యాయి అట్టి చెక్కును మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి అనేది పేద ప్రజలకు వరం అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేకమైన పథకాలను పేద ప్రజలకు అందిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్, సీనియర్ నాయకులు అంబాల రవి, మైనారిటీ అధ్యక్షులు రఫీ, యాకుబ్ పాషా, జరుపుల ప్రవీణ్, బిట్ల శ్రీనివాస్, రవీందర్, కుమార్, మాచర్ల చెన్నమలు, కొంకాల బాబు, అబ్దుల్,కస్తూరి వీరన్న,లబ్దిదారుడి కుమారుడు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో ఎన్సిసి క్యాడేట్స్ ఎంపిక

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో 2025-26 సంవత్సరానికి గాను సెలక్షన్ నిర్వహించి 20 మంది విద్యార్థులను ఎన్సిసి క్యాడేట్స్ గా ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, ఎన్సీసీ ఆఫీసర్ డా. రాజీరు ఆధ్వర్యంలో ఎన్సిసి ఉన్నత స్థాయికి వెళ్తుందనీ, విద్యార్థులలో క్రమశిక్షణ, యూనిటీ, పోటీ తత్వాన్ని పెంచి మంచి లక్షణాలు పెంపొందేలా ఎన్సీసీ కృషి చేస్తుందని అందుకే పోటీ కూడా భారీగా ఉందని అందుకే 20 ఖాళీలకు దాదాపు 80 మంది విద్యార్థులు పోటీపడ్డారని తెలియజేశారు. సెలక్షన్ కోసం వచ్చిన ఆర్మీ ఆఫీసర్లు శేష్ నారాయణ్, దిలీప్ పటేల్ విద్యార్థులచేత రన్నింగ్, ఎత్తు, బరువు, పుష్యప్, మెడికల్ ఎగ్జామ్స్ నిర్వహించి రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి భవిష్యత్తులో ఉన్నత విద్యలో ఉద్యోగ అవకాశాలలో ఈ ఎన్సిసి సర్టిఫికెట్ ఎంత ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ రాజీరు, శ్రీమతి రజిత, డాక్టర్ రాంబాబు, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, పీడీ రమేష్ , మాధవి, లావణ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## రెండు ద్విచక్ర వాహనాల డీ

### ఇద్దరికీ తీవ్ర గాయాలు

చిట్యాల, ఆగస్టు 25 ప్రభాతవార్త:



మండలంలోని నవాబుపేట మూలమలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మొగుళ్లపల్లి మండలం బంగ్లా పల్లి గ్రామానికి చెందిన ఎండి అంకుష్ , అతని తల్లి సలీమా తో కలిసి మొగులపల్లి నుండి చిట్యాల వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నట్లు చెప్పారు. మొగుళ్లపల్లి మండలం పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన గంధం శివకుమార్ తన స్నేహితుడితో కలిసి చిట్యాల నుండి మొగుళ్ళపల్లి వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తు ఎదుటి ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి ఈ సంఘటనలో శివకుమార్ అంకుష్ లకు తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. గాయాలైన ఇద్దరినీ చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు మట్టి విగ్రహాలే ముద్దు

నల్లబెల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు పర్యావరణహిత మట్టి విగ్రహాలే ముద్దు అని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి ఏ సునీత పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలోని ఏకో క్లబ్ ఇన్చార్జ్ ఉపాధ్యాయురాలు జమున రాణి ఆధ్వర్యంలో బాలికలు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి. పసుపు. గోధుమపిండి. పలు రకాల విత్తనాలతో గణపతి విగ్రహాలను తయారు చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులచే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సునీత మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకానికి స్వస్తి చెప్పి. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను తయారు చేసుకోవడం ముద్దు అని ఆమె పేర్కొన్నారు. మన భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రకృతి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. విద్యార్థులు తయారుచేసిన గణపతి విగ్రహాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఏకో క్లబ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజిద్దాం

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని పరి రక్షి ద్దాం అని వన ప్రేమి గోకా రామస్వామి ఒక ప్రకటన లో పిలుపు నిచ్చారు. బుజ్జి మట్టి గణపతులనే పూజిద్దాం అని తెలిపారు. మనల్ని దేవుడు పుట్టిస్తే మనం భగవంతుడిని పుట్టించే ఒక మహా పండుగ వినాయక చవితి అని అన్నారు. పార్వతి మట్టి గణపతిని చేసి ప్రాణ ప్రతిష్ట చేసిన ఒక మహా పండుగ వినాయక చవితి అని మనము సహితం మట్టి గణపతులను చేసి పూజిద్దాం, నవ రాత్రి ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకుందాం అని తెలియజేశారు. గణనాదున్ని ఎత్తుతో కాకుండా భక్తితో పూజిద్దాం అని తెలిపారు. ధ్వనితో, రంగులతో వాతావరణాన్ని కలుషితం చేయకుండా జాగ్రత్త లు పాటిద్దాం అన్నారు. నీటి కాలుష్యం, ధ్వని కాలుష్యం, వాయు కాలుష్యలకు దూరంగా ఉండి మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని వన ప్రేమి, పర్యావరణ వేత్త తెలియజేశారు.

JAYAMUKHI
INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
AUTONOMOUS, NARSAMPET, WARANGAL–506332 (TG)
Ph:8897971169, 9398077432
NOTIFICATION FOR SPOT ADMISSION INTO I YEAR B. TECH FOR THE ACADEMIC YEAR 2025-26
Applications are invited from the eligible candidates as per the guidelines given by Convenor TGEAPCET- 2025, on or before 29-08-2025 in the college premises for following courses.
B. TECH: CSE, CSE (AIML), CSE (DS), CSIT, ECE, EEE, MECH, CIV
Email: principal@jits.in Website: www.jits.in
Sd/- Principal




## కృషిని గుర్తించి అవార్డును అందించడం గర్వకారణం

**-ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు**

**-సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డ్స్‌ను అందుకున్న ఆదర్శ**

**-హర్షం వ్యక్తం చేసిన పాఠశాల చైర్మన్ కరుణాకర్ రావు, విద్యావేత్తలు**

కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త




కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషితలు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డ్‌లను అందుకున్నారు. హైదరాబాదులో నిర్వహించిన ఎడ్యుటెక్ ఎక్స్ పో-2025 కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా నేషనల్ ప్రిన్సిపాల్ అవార్డ్స్ ను కార్తీక్ రావు, కృషితలకు ప్రధానం చేశారు. అనంతరం ఎడ్యు ఎక్స్ పో కార్యక్రమంలో విద్యా రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, ఏఐ ఇంటిగ్రేషన్ పై శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కార్తీక్ రావు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో గత 36 సంవత్సరాలుగా ఉత్తమ విద్యా సేవలను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిచేలా చేస్తున్న కృషిని గుర్తించి ప్రతిష్ఠాత్మకమైన సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డును ఇవ్వడం గర్వకారణమన్నారు. ఆదర్శలో 21వ సెంచరీ స్కిల్స్, ఆధునిక విద్య విధానాలు, ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణ తో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషితలు నేషనల్ అవార్డ్స్ అందుకోవడం పట్ల ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, ఆగష్టు 25, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండల మాజీ జడ్పీటీసీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య తల్లి లింగమళ్ల సమ్మక్క ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య, మాజీ ఎంపిపి రత్నం సుబద్ర, సడవలి, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, డీసీసీ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మండల సెక్రెటరీ మోత్కూరి రవి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, బోర్లగూడెం మాజీ ఎంపిటీసి వావిళ్ల పాపయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోక శ్రీనివాస్, చీటూరి అశోక్, రాధారపు పోచయ్య, శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, తిరుపతి, నాయక్, జోడే విజేందర్, స్వామి, గుండాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**-కాటారంలో 5మండలాల శాంతి కమిటీ సమావేశం**

కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకొని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ కోరారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని 5 మండలాల గణేష్ మండలి నిర్వాహకులతో సోమవారం పోలీసులు నిర్వహించి, శాంతి కమిటీ సమావేశంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ



పలు సూచనలు చేశారు. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడటం నిషేధమన్నారు. సమావేశంలో కాటారం సీఐ ఈ.నాగార్జున రావు, మహాదేవపూర్ సీఐ బి.వెంకటేశ్వర్ రావు, కాటారం ఎస్సైలు శ్రీనివాస్, రాజశేఖర్, మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తదితరులు హాజరైనారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కి వినతి

కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాటారం మండలంలో ఉన్న వివిధ సమస్యలు పరిష్కరించాలని కాటారం తహశీల్దార్ నాగారాజుకి బీజేపీ మండల్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని బిజెపి కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ..కాటారం మండలకేంద్రంలో కొత్త బస్‌స్టాండ్ ఏర్పాటు చేయాలని, భూభారతి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని, ఇరిగేషన్, రెవిన్యూ సంయుక్తంగా సర్వే చేసి తిమ్మనకుంట చెరువు భూమిని కాపాడి కబ్జా



దారులపై కేసులు నమోదు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితా విడుదల చేయాలన్నారు. అలాగే రైతులకు పెండింగ్ బోనసు డబ్బులు విడుదల చెయ్యాలని, మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని, కాటారం హాస్పిటల్‌ని 50 పడకలగా చేయాలని, కాటారం మండలంలో ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని, కూరగాయల మార్కెట్‌ని నిర్మించాలని వినతిలో కోరారు. పై సమస్యల పరిష్కారం కాకుంటే బీజేపీ మండల పార్టీ పక్షాన ఉద్యమాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, జిల్లా నాయకులు జిల్లెల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శులు మంత్రి సునీల్, గోగుల రాజేష్, బొంతల రవీందర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు ఇంజమూరి సదానందం, ఎరుకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**

**-వసతి గృహ విద్యార్థులకు హ్యాండ్ వాష్‌పై అవగాహన**

కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, దామెర కుంట ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌ను స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో జిల్లా ఎపిడమిక్ టీమ్ హాస్టల్‌లను సందర్శించి వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పిల్లలను ఆరోగ్య సమస్యలు



అడిగి తెలుసుకుని మందులు పంపిణీ చేశారు. పిల్లలకు ఆరోగ్యం వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి పర్సనల్ హైజీన్ మరియు పరిసరాల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాషింగ్ గురించి తెలియజేశారు. వంటశాలలను, వాష్ రూమ్‌లను సందర్శించి ఎప్పటికప్పుడు శానిటేషన్‌ను చేసుకోవాలని తెలియజేసి నీళ్ల శాంపిల్స్‌ను సేకరించారు. పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పిల్లలకు తినే ఆహారాన్ని వేడిగా పెట్టాలని, వండిన పదార్థాల మీద మూతలు ఉంచాలని త్రాగునీటిపై, వాడుకునే నీటిపై ఎల్లప్పుడు మూతలు ఉంచాలని తెలియజేశారు. మంచి ఆరోగ్యం కోసం ఆటలు అవసరమని తెలియజేశారు. పిల్లలకు ప్రతిరోజు ఉదయం యోగా చేయించాలని అవగాహన కల్పించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్.మధు సూధన్, మలేరియా జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రోహిణి, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత, జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు రమేష్ కుమార్, కాపర్తి రాజు, తలకోటి పరమేశ్వర్, ఊరుగొండ గోపి, సతీష్, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, బృంద, శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్‌లు కుమ్మరి రజిత, విజయలక్ష్మి, స్వాతి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత గుడుంబా పట్టివేత

**-మహిళపై కేసు నమోదు**

మల్హర్‌రావు, ఆగష్టు 25, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గ్రామంలో సోమవారం నిషేధిత గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్న భూక్య సరోజన అనే మహిళపై కేసు నమోదు చేసినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. నిందితురాలి ఇంటి వద్ద 20 లీటర్ల గుడుంబాను, 300 లీటర్ల గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో నిషేధిత మత్తు పదార్థాలు తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు. ఈ దాడులలో



కొయ్యూరు ఎస్సై-2 రాజన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**JAYAMUKHI COLLEGE OF PHARMACY**
(Approved by PCI, Affiliated to Kakatiya University), Narsampet, Warangal-506332
**WANTED FACULTY**
Jayamukhi College of Pharmacy is looking for experienced candidates for the following posts. Interested candidates may mail their details within 7 days.
**PROFESSORS/ASSOCIATE PROFESSORS/ASSISTANT PROFESSORS**
For B. Pharm. / M.Pharm. / Pharm.D
Pharmaceutics, Pharmacology, Ph. Chemistry, Pharmacognosy & Ph. Practice
Qualifications as per PCI Norms
Email: jcpn.ku@gmail.com
Sd/- Principal

# సింగరేణి ఆధ్వర్యంలో హరితహారం

**భూపాలపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



తెలంగాణ 76 వ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జంగేడు హై స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసి మొక్కను నాటి నీరు పోయడం జరిగింది. జీయం మాట్లాడుతూ స్కూల్ వాతావరణం చాలా బాగుంది అని, స్కూల్ స్కూల్లో సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపాల్ గారు తెలియజేశారని, నావల్ల అయ్యే వాటిని తప్పకుండా చేస్తారని, కొమటికుంట, చెరువు బ్యాక్ వాటర్ , ను మట్టితో నింపి వేసవి కాలం లోపాల మీకు క్రీడా ప్రాంగణంగా తయారు చేయడానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. భూపాలపల్లి ఏరియాలో చాలా భూభాగం లో పచ్చదనం కనబడేలా వృక్షసంపదను వృద్ది చేసేందుకు కొన్ని లక్షల మొక్కలు నాటమని చెప్పడం జరిగింది. హరితహారంలో చాలా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మరియు మానవ జాతిని మనుగడకు మొక్క లను పెంపొందించుకోవలసిన భాద్యత మనందరిదని పేర్కొన్నారు. మొక్కలు. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతిఒక్కరు చేయూతనివ్వాలని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతిమొక్కను కాపాడుకోవలసిన భాద్యత కూడా మనదే అని వారు చెప్పడం జరిగింది. ప్రజలందరూ అధికసంఖ్యలో మొక్కలు నాటి వాటిని కన్నా బిడ్డలవలె చూసుకోవడం మన బాధ్యత అని జి యం కోరడం జరిగింది. మరియు నిడనిచ్చే చెట్లతో పాటు పండ్లనిచ్చే చెట్లను అధిక సంఖ్యలో పెంచడంవలన అడవులను వదిలి జనవాసాలలోకి వస్తున్న కోతుల బెడద కూడా కొంతవరకు తగ్గుముఖం పట్టవచ్చునని జి యం తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి, పి పోషమల్లు, సంక్షేమ అధికారి, శ్రావణ్ కుమార్, ఫారెస్ట్ అధికారి, రాహుల్, స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎంసిపిఐ(యు) పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**




గ్రామాల్లో ఎంసిపిఐ(యు) పార్టీ బలోపేతానికి కృషి చేయాలని డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజ సాహెబ్ అన్నారు. సోమవారం ఎంసిపిఐ(యు) నల్లబెల్లి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి దామ సాంబయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజసాహెబ్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయని ఈ క్రమంలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కార్యకర్తలు ఆందోళన పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయత్తం కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఎన్నికల హామీలన్నింటినీ అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సమస్యలపై గ్రామాల్లో కార్యకర్తలు సర్వే నిర్వహించి స్థానిక అధికారులకు విన్నవించాలని పరిష్కార కాకపోతే పోరాటాలకి శ్రీకారం చుట్టాలని ఈ క్రమంలో అన్ని గ్రామాల్లో తక్షణమే పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశం ప్రారంభంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు మహిళా సంఘం మండల కార్యదర్శి మార్త సుధ, మండల నాయకులు లూతిమార్ రెడ్డి. శ్రీకాంత్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో రైతులకు యూరియాను అందించకుండా అరిగోస పెడుతుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా యూరియా కొరత పైన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పెద్ది పాల్గొని మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రెండు పార్టీలు కూడా యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తున్నాయి. రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు.నానో యూరియా పైన రైతులకు సరైన అవగాహన కల్పించకుండానే షరతులు పెట్టి యూరియా బస్తాలు కొనాలంటే నానో ఏరియా కొనాలని రైతులను వేధిస్తున్నారు. బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారు. రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, ,నియోజకవర్గ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, పిఏసిఎస్ ఛైర్మెన్ మారం రాము,మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి,ఇదునూరి యాకయ్య, గుంటుక సోమయ్య, తోట సాంబయ్య, ధోనికేనా సారంగపాని, కారింగుల సురేష్, బొడ్డుపల్లి రాజు దేవానబోయిన విరభద్రం డైరెక్టర్, క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు రైతు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గోశాల ఉత్పత్తులతో రైతుల పెట్టుబడులు తగ్గుతాయి

**రేగొండ ఆగస్టు 25 ప్రభాతవార్త :**



గోశాల ఉత్పత్తులతో వ్యవసాయ రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, ఎచ్ ఎమ్ టివి ప్రతినిధి పల్లె రాములు అన్నారు. సోమవారం సిరికొండ తిరుపతి రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివ కేశవ గోశాల సేవాసమితిని పల్లె రాములు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయము అభివృద్ధి గురించి రైతులలో అవగాహన పెంచడానికి శివకేశవ గోశాల సేవాసమితి వారు చేస్తున్న ప్రయత్నము చాలా గొప్పదని ఇది రైతులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. గోశాల ఉత్పత్తులతో రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గించడానికి,అదేవిధంగా సేంద్రియంగా పండిన పంటలను తిన్న ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి గోశాల ఆధ్వర్యంలో చేస్తున్న ప్రయత్నానికి నావంతుగా సహకారం అందించగలనని ఈ సందర్భంగా రాములు గారు నిర్వాహకులకు తెలియజేసినారు. పలువురు సేంద్రియ వ్యవసాయం చేయు రైతులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం మండల అధ్యక్షులుగా దుంపేటి బిక్షపతి

**రేగొండ ఆగస్టు 25 ప్రభాతవార్త :**



తెలంగాణ కుమ్మర సంఘం మండల అధ్యక్షులుగా దుంపేటి బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ కుమ్మర సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా గౌరవ అధ్యక్షులు, ఇన్చార్జి ఆకారపు శంకర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకారం శంకర్ మండల కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. మండల కేంద్రంలోని రావులపల్లికి చెందిన దుంపేటి బిక్షపతి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైనట్లు జిల్లా ఇన్చార్జి ఆకార శంకర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా దుంపేటి పోషాలు, మండల ప్రధాన కార్యదర్శిగా చిగురు మామిడి మోహన్, కోశాధికారిగా ఆరుట్ల రఘు, సహాయ కార్యదర్శిగా నాంపల్లి శంకర్, కార్యదర్శిగా అన్నారపు రాజేందర్, ప్రచార కార్యదర్శిగా అన్నారపు సతీష్, సలహాదారులుగా అన్నారపు శంకరయ్య, పెద్దపెల్లి రమేష్, శనిగీరపు వెంకన్న, అన్నారపు భాస్కర్, దుంపేటి నాగరాజులను ఏకగ్రీవంగా నియమించినట్లు శంకర్ తెలిపారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన దుంపేటి బిక్షపతిని జిల్లా, మండల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించిన కుల సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మర కుల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం నాయకులు ఇటకాల రమేష్, కూనారపు రఘు, సముద్రాల రాజు, కొండపర్తి ఇస్తారి, ఆవు నూరి రామన్న, ఒడెల చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మృతులి కుటుంబానికి పరామర్శ

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల కేంద్రంలో బీసీ నాయకులు గోనెల రామకృష్ణ ముదిరాజ్ తల్లి భాగ్యలక్ష్మి దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ భాగ్యలక్ష్మి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి నీల సుధాకర్ ముదిరాజ్, దుగ్గొండి మండలం నాయకులు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పిట్టల రామస్వామి, పాండవుల వెంకటేశ్వర్లు, నాగభూషణ చారి తదితరులు పాల్గొన్నారు.

JAYAMUKHI
INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
AUTONOMOUS, NARSAMPET, WARANGAL-506332 (TG)
Ph:8897971169, 9398077432
WANTED FACULTY
JITS is looking for experienced, dynamic and dedicated candidates for the following posts. Interested candidates may mail their details within 7 days.
PROFESSORS/ASSOCIATE PROFESSORS/ASSISTANT PROFESSORS
For CSE, CSE (AIML), CSE (DS), CSIT, ECE, EEE, MECH, CIV, Maths, Physics, Chemistry, English, MBA
Qualifications & Pay scales as per AICTE Norms
Email: principal@jits.in Website: www.jits.in
Sd/- Principal

# ప్రజలకు నరకం చూపిస్తున్న ఊరట్టం రోడ్డు

**అధికారుల నిర్లక్షపునీడలో**

**వెనుకబాటు**

**అడవిదారులకుమోక్షంకలిగినా**

**కదలని అధికారులు**

**మోరంపోసి చేతులు దులుపు**

**కున్న అటవీశాఖ**

**లక్షలనిధులు మట్టిపాలైన వైనం**



మేడారం (ప్రభాతవార్త ఆగస్టు 25)

మారుమూల గ్రామాల్లో ఉండే గిరిజన ప్రజలకు రోడ్డునిర్మించుటకు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కోట్లాదిరూపాయలను ఖర్చుచేస్తుంది. కాని అటుఫారెస్టు అధికారులు మోకాలడ్డు పెట్టిపనులు ఆపుజేయించారు. ఈవీషయం మంత్రిసీతక్క దృష్టికి వెల్లింది. ఎంతొకృషిచేసి అటవీశాఖ అనుమతులు తెచ్చారు. ఇప్పడేమో పనులుచేసెందుకు అధికారులు, కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. గత ఏడాది ఇదే ఊరట్టంరోడ్డును ఇక్కడినుంచి ఐలాపురం దాకచేస్తె గిరిజనులకు రవాణాసౌకర్యం కలుగుతుందని అధికారులను మంత్రి ఆదేశించారు. అధికారులు వారంరోజుల్లో వెల్లిచూసి మళ్లి ఏమిమాట్లాడకుండా మోనంగా ఉండిపోయారనితెలిసింది ,ఇదిలా ఉండగా గత ఎడాది మేడారం మినిజాతరకు ఖమ్మం ,గుండాల, ఇల్లందు,దామెరతోగు లింగాల, బందాల గ్రామాల నుంచి గిరిజనులు, గిరిజనేతరులు ఈరోడ్డునుంచి ఐలాపురు, జాతరకు వచ్చారు. ఇబ్బందులు పడకుండా అటవీశా ఖ అదికారులకె మట్టి పనులను అప్పగిస్తె మండలస్తాయి అధికారి ఒకరు మట్టిపోసి చదునుచేయకుండా వదిలేసెను. వర్షానికి బురదమయంగ మారింది ఆడబడుచు మట్టిపాలైనాయి. రోడ్డుపై గుంతలు పడ్డాయి, బురదగా మారి ప్రయణికులు వెల్లేవిదంగా లేకుండా పోయిందని ఆప్యాయత ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన ఊరట్టం నుంచి ఐలాపురం వెల్లేరోడ్డు పై అదికారులు దృష్టిపెడతె ప్రయణికులకు సౌకర్యంగా ఉంటుందని కోరుతున్నారు. తుపాకులగూడెం, దేవాదూల, సింగారం, గంగూడెం, గుట్టలగంగారం గ్రామాల ప్రజలు ఐలాపురం మీదుగా ఈరోడ్డునుంచె ఇబ్బందులు పడుతు ఊరట్టం చేరుకున్నారు. మేడారం మినిజాతరకు వచ్చివెల్లారు. ఇప్పటికైన అధికారులు అభివృద్ధిచేయలనికోరుతున్నారు.




# ప్రజావాణికి 51 ఫిర్యాదులు

**ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు 20,గృహ నిర్మాణ శాఖ 10, పెన్షన్ 2, ఉపాధి కల్పన 2 , ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆది కర్మ యోగ అభియాన్ పై అవగాహన సదస్సు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆది కర్మ యోగ అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికాసత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని గిరిజనులందరినీ అభివృద్ధి చేయాలని సంకల్పించిదనీ, అందులో భాగంగా ఆది కర్మ యోగి కార్యక్రమాల ద్వారా 7 డిపార్మెంట్ల నుండి రాష్ట్ర స్థాయి శిక్షణ పంపించడం జరిగిందని, జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తో జిల్లా ఉన్నత అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అన్ని శాఖల సమన్వయంతో సంపూర్ణమైన ప్రభావంతమైన మార్పుల కోసం ప్రభుత్వ ప్రయత్నాలను ఏకీకృత చేసి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాలకు కీలక సేవలను విస్తరింప చేయడంలో భాగంగా 17 శాఖల పరమైన మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 సృజనాత్మకతలను ముఖ్యంగా మౌలిక వసతులు ఆరోగ్య, విద్య జీవన ఉపాధి కల్పించడం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగాల పేరుతో బడా మోసం

**పోలీసులకు చిక్కిన మోసగాడు**

**ఏజెన్సీ ప్రాంత యువత లక్ష్యంగా పైసా వసూల్**

వెంకటాపురం ప్రభాత వార్త,

ఏజెన్సీ ప్రాంత యువత అమాయకత్వాన్ని లక్షంగా చేసుకొని కాసుల వేటకు తెగబడ్డాడు నయా మోసగాడు. నకిలీ నియామక పత్రాలు సృష్టించి పోలీసులకు అడ్డంగా దొరికిన ఓ బడా మోసగాడి కథ ఇది. విషయం పూర్వపరాల్లోకి వెళితే సోమవారం ఉదయం వెంకటాపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కె. తిరుపతిరావు విధి నిర్వహణలో భాగంగా సిబ్బందితో వెంకటాపురం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద ఉన్న అనుమానంగా తారసపడుతున్న వ్యక్తులను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతని వివరాలు సేకరించారు. తన పేరు తేజవత్ అనీల్ నాయక్,కవిరాజ్ నగర్,ఖమ్మం అని చెప్పడంతో అతనిపై వెంకటపురం పోలీస్ స్టేషన్ లో అమాయక ప్రజలకు ప్రభుత్వ కొలువులు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన కేసులో నిందితుడని భావించి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు ధర్యాప్తు చేస్తున్న అధికారి వెంకటాపురం సిఐ కి చరవాణి ద్వారా సమాచారం అందించారు. సి.ఐ అక్కడకు చేరుకొని అతని వివరాలు అడిగి తెలుసుకొని అతను కేసు నెంబర్ 163/2025 U/s 420 IPC లో నిందితుడని నిర్ధారించుకొని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు.అతను చెప్పిన ప్రకారం తేజవత్ అనీల్ నాయక్ అనే వ్యక్తి తనకు సెక్రటేరియట్ లో సీనియర్ ప్రభుత్వ అధికారులతో పరిచయాలు ఉన్నాయని, రాజకీయ నాయకులతో పలుకుబడి ఉన్నదని నిరుద్యోగ యువతని లక్ష ్యంగా చేసుకొని వారి అవసరాన్ని ఆసరాగా తీసుకొని వారికి నఖిలీ ఐ.డి కార్డులు, నఖిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలు చూపించి వారికి ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తుంటాడు. ఈ క్రమంలో 2019 సం,,లో వెంకటాపురంకు చెందిన గొంది లావణ్య అనే ఆమెకు పరిచయమై ఆమెకు (టాన్స్కో డిపార్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అతను తయారు చేసుకున్న నఖిలీ ఐ.డి కార్డులు, న ఖిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలు చూపించి ఆమెకు ఉద్యోగం ఇస్తున్నట్లు అక్కడ ఇక్కడ కారు లో తిప్పి, ఆమె ద్వారా ఆమెకు సన్నిహితులైన ఇర్పా రామకృష్ణ, ఇర్పా శ్రీలేఖ, గొండి మురలి కృష్ణ, బోదేబోయిన



ప్రశాంత్, జిమ్మిడి నర్సింహారావు, చెన్నూరి మహేశ్వరి, ఉమా శంకర్, చైతన్య, మన్మధ రావు, కల్యాణ్ దొర, యాలం పద్మ, సుమా, సరిత, విజయలక్షి ్మ, వెంకటలక్షి ్మ, పవన్, ఇమ్రాన్, అజ్మల్, మహేశ్, లక్షి ్మ, ఆదిలక్షి ్మ, సుమలత, తాళ్ళ సునీల్, పార్వతి, మురళి అనే వ్యక్తులను కూడా తన మోసపూరిత మాటలతో నమ్మించి తన వద్ద ఉన్న న ఖిలీ ఐ.డి కార్డులు, నఖిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను చూపించి అందరి వద్ద నుండి 20202022 సం,,లో మొత్తంగా రూ: 72,00,000/ నగదు తీసుకొని మోసం చేసి తిరుగుతున్నాడు. ఈ విషయమై పై వారందరూ పలుమార్లు అతడిని కలవడానికి ప్రయత్నం చేయగా అతను దొరకాకుండా తప్పించుకొని తిరుగుతుడటంతో భాదితులు వెంకటాపురం పోలీస్ వారిని ఆశ్రయించారు. ఇతనిపై 2025 ఆగస్టు 16వ తేదీన కేసు నమోదు అయింది.దర్యాప్తులో భాగంగా నిందితుడి గురించి విచారిస్తున్న క్రమంలో సోమవారం నాడు సదరు నిందితుడు మరొక రెండు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను తీసుకొని అమాయక ప్రజలను మోసం చేయడానికి వచ్చి పోలీసులకు చిక్కాడు.

**మోసపూరిత వ్యక్తుల మాటలు నమ్మకండి.ఏఎస్పి శివం ఉపాధ్యాయ**

.నిరుద్యోగ యువత అవసరాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది వ్యక్తులు ఇలా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేసే అవకాశం ఉన్నది. ముఖ్యమైన పబ్లిక్ నోటీసు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పుకునే మోసపూరిత ఏజెన్సీలు,వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండండి. ప్రభుత్వ ఉద్యోగాలను అధికారిక మార్గాల ద్వారా ప్రకటిస్తారు. ఉద్యోగాలకు హామీ లేదు, హామీ ఇచ్చిన ఉద్యోగాలను, హామీ ఇచ్చే ఏజెన్సీలు లేదా వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండండి. ఇలా మోసపూరిత మాటలు చెప్పే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండండి.ఎవరూ కూడా డబ్బులు ఇచ్చి మోసపోకండి. ఉద్యోగ అవకాశాల కోసం అధికారిక ప్రభుత్వ వెబ్సైట్ లపై ఆధారపడండి. ఇలా మోసం చేసే ఏజెన్సీలకు సంబంధించి మీకు ఏదైనా సమాచారం లేదా ఫిర్యాదులు ఉంటే, దయచేసి ముందుకు వచ్చి చర్య తీసుకోవడంలో మాకు సహాయం చేయండి. తెలంగాణ పోలీస్ డిపార్ట్ మెంట్ ప్రజల శ్రేయస్సు కొరకు పనిచేస్తుంటుంది. అదేవిధంగా ఎవరైనా వ్యక్తులు ఇలా మోసపూరిత మాటలతో అమాయక ప్రజలను మోసం చేసినట్లయితే పోలీస్ వారు తీసుకొనే కఠినమైన చర్యలకు నేరుగా భాద్యులవుతారని ఏఎస్పి శివం ఉపాధ్యాయ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల పనితీరు

**నిధులు మంజూరైన నిర్లక్ష ధోరణి ఎందుకు**

**రాంపూర్ శిధిలా వ్యవస్థలో ఉన్న డ్రాప్**

**రాంపూర్ తునికి చెట్టు డ్రాప్ కు కాలువకు భారీ గండి.**

**గండి మరమ్మతులు చేయాలంటే 1000 సిమెంట్ బస్తాల ఇసుక కావాలే**

**మరమ్మతులు చేయకుంటే నాటు వేసిన 580 ఎకరాల పొలాలు ఎండినట్టే**

**రాంపూర్ పొలాలకు నీరు అందడం చాలా కష్టం అంటున్న కోట కాలువ మాజీ చైర్మన్**

గోవిందరావుపేట ప్రభాతవార్త



రాంపూర్ తునికి చెట్టు పరిధిలో ఉన్న డ్రాప్ రెండు మూడు సంవత్సరాల క్రితమే డ్రాప్ శిథిల వ్యవస్థలో ఉందని, డ్రాప్ కు భారీగా గండ్లు పడ్డాయని రైతులు నీటిపారుదల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ప్రతి సంవత్సరం గండ్లను పూడ్చుకుంటూ రైతులు పంటలు సాగు చేశారు. అధికారులు స్థానిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, ఈ సంవత్సరం జనవరి మాసంలో డ్రాప్ మరమ్మతులకు 28 లక్షల నిధులు మంజూరు చేశారని ఐబి అధికారిలు తెలిపారు. కాంట్రాక్టర్ నిరక్ష ్యం వలన డ్రాప్ నిర్మాణం పనులు మొదలుపెట్టలేదు. వర్షాకాలం సీజన్ మొదలవడంతో సకాలంలో వర్షాలు పడడంతో,రైతులు డ్రాప్ కింద కుటుంబరావు బుర కింద(80) ఎకరాలు, రాంపూర్, ఇప్పలగడ్డ( 500 )వందల ఎకరాల వరి నాట్లు వేశారు. మద్దినేని రామరాజు పొలం పరిధిలో రెండు గుంటల విస్తీర్ణంతో డ్రాప్ కు సుమారు 12 ఫీట్ల ఎత్తుతో భారీ గండి పడింది. ఈ గండి పుడ్చాలంటే 1000 ఇసుక బస్తాలు నింపి కింది నుంచి డ్రాప్ వరకు పేర్చుకుంటూ వెళ్తే గాని రాంపూర్, కుటుంబరావు బుర, పంట పొలాలకు నీరు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐతే ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులకు శాపంగా మారడం వలన రైతులు అయోమయపాసితుల్లో, ఉండి వేసిన పంటలు చేతికొచ్చే వరకు రైతన్నలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లక్నవరం చెరువుకు ప్రధాన కాలువలో ఒకటి అయినా కోట కాలువ మరమ్మత్తుల కోసం గత 8 నెలల కిందట 28 లక్షల రూపాయలు మంజూరు గాక ఇప్పటివరకు కూడా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు జరగకపోగా నీరు వృధాగా పోతున్న కూడా నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు ఉండడం వల్లనే గుత్తిదారుడు నిరక్ష ్యం చేస్తున్నారని రైతులు అంటున్నారు. ఎన్నో ఏండ్ల కింద పడి ఉన్న గండి కాడ ఎప్పుడు వృధాగానే నీళ్ళు పోతుండడం వలన కొస పారకం రైతుకు నీళ్ల అందకపోవడం వలన రైతుల పంట పొలాలు చేతి కి వస్తాయో రావో అన్న భయాందోళనలో ఉంటున్నారు రైతన్నలు. ఎన్నో ఏళ్ల గడుస్తున్న నిధులు లేవన్న మండల నీటిపారుదల శాఖ అధికారులు నిధులు వచ్చినా కూడా గుత్తేదారునితో పనులు ఎందుకు చేయించలేకపోతున్నారు అని రైతులు ఆగ్రహంతో ఉంటున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని అలసత్వం వదిలి గుత్తేదారుణితో కాలువ గండి మరమ్మతులు చేపించి రైతులకు పూర్తిస్థాయిగా నీరు అందే విధంగా చూడాలని నీరు వృధా పోకుండా సద్వినియోగం అయ్యేవిధంగా చూడాలని అధికారులను రైతులు కోరుకుంటున్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

## యూరియా అక్రమ అమ్మకాలపై చర్యలేవి..?

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు**

వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త



రైతన్నలకు యూరియా నిబంధనం లేకుండా అందించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి నవీన్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడారు. యూరియా సకాలంలో రైతన్నలకు అందించాలని అధికారులని కోరారు. ఒక ఎకరానికి యూరియా ఎంత మోతాదులో ఉపయోగించాలో అంతే రైతన్నలకు అందించేలా అవగాహన కల్పించాలన్నారు. ఒక యూరియా బస్తా 250 రూపాయలకు అమ్మాల్సి ఉండగా బ్లాక్ మార్కెట్లో 300 నుండి 350 వరకు అమ్ముతున్నట్టు ఆరోపణలు చేశారు .ఇతర సరిహద్దు రాష్ట్రాలైన చతిస్గడ్ కు అక్రమార్గాన యూరియా ఎగుపతి చేస్తున్నారని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు యూరియా తరలించకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులను కోరారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దామోదర్ ,వేల్పురి లక్షీ ్మనారాయణ, శ్రీనివాస్, జాగర శివాజీ యాదవ్ ,సాయి, మహిళా మండల అధ్యక్షురాలు పెనుమత్స మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ విద్యార్థుల భవిష్యత్తుకు పెనుభూతం

**సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్**

వెంకటాపురం(నూగూరు),ప్రభాత వార్త

జీవితంలో విద్యార్థి దశ కీలకం అలాంటి దశలో ర్యాగింగ్ కు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ అన్నారు.వెంకటాపురం జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ చట్టాలు,విద్యార్థుల భవిష్యత్ పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థుల జూనియర్ విద్యార్థులను స్నేహితులుగా కలిసి మెలిసి ఉండాలని సూసించారు.విద్యార్థిని ,విద్యార్థులు ర్యాగింగ్,డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు.ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వెంకటాపురం(నూగురు) ఎస్సై కొప్పుల తిరుపతి మాట్లాడుతూచదువుకునే రోజులు ప్రతి ఒక్కరిలో అందాన్ని ఇస్తాయని,అందరు కలిసి మెలిసి ర్యాగింగ్ కు దూరంగా వుండాలని కోరారు.విద్యా సంస్థల యాజమాన్యాలు కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూసించారు.విద్యార్థులు మద్యానికి బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని తెలిపారు.ర్యాగింగ్ పిర్యాదు కొరకు సిఐ వెంకటాపురం 8712670114,ఎస్సై వెంకటాపురం 8712670098 డయల్ 100 ని సంప్రదించాలని తెలిపారు. ప్రొబిషనరీ ఎస్సై తిరుపతి రెడ్డి,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## కోతుల సమస్యను ప్రభుత్వం అరికట్టాలి

**బిఆర్ఎస్ నేత భూక్య జంపన్న**

ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :



ములుగు జిల్లాలోని ములుగు, వెంకటాపూర్,గోవిందరావుపేట, తాడువాయి, ఎటురూనాగారం, ప్రాంతాల్లో కోతుల సమస్య తీవ్రంగా మారి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందనీ, ఈ సమస్య నుండి ప్రజలను కాపాడాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న అధికారులను కోరారు. పంట పొలాల్లో రైతులు, హాస్టల్లో హాస్టల్ విద్యార్థులు, గ్రామాల వీధుల్లో తిరిగే ప్రజలు, రహదారులపై ద్విచక్ర వాహనదారులు కోతుల వేధింపుల వలన నిత్యం కష్టాలు పడుతున్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన అన్నారు.ఈ ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ కోతులు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. రైతుల పంటలను నాశనం చేస్తున్నాయి.రైతులు పొలాల్లో పనిచేయడానికి భయపడుతున్నారు. పిల్లలు స్కూళ్లకు వెళ్లే పరిస్థితి లేదు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులపై దాడులు చేసి గాయపరిచే ఘటనలు పెరుగుతున్నాయి. ఈ సమస్యను ఇక నిరక్ష ్యం చేయ కుండ ప్రభుత్వం వెంటనే వన్యప్రాణి శాఖ, స్థానిక అధికారులను రంగంలోకి దించి కోతుల సమస్యను పరిష్కరించాలి" అని ఆయన అన్నారు.

## వైభవంగా ఉత్తరా నక్షత్ర పూజ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 25:

మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఉత్తరా నక్షత్ర పూజను వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్ర పర్వదినం సందర్భంగా సోమవారం ఉదయం అయ్యప్ప స్వామికి ప్రత్యేక అలంకరణలో భక్తజన సమూహం నడుము అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పడి వెలిగించి స్వామివారిని దర్శించుకుని భక్తజనం పులకించిపోయారు ఈ సందర్భంగా స్వామి వారి శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, వంగరి గోపి , అజ్మీర సమ్మయ్య గురుస్వామి,చింత సాంబయ్య. మోడం రమేష్, రామన్నగూడెం మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ ,కా త యాదగిరి, ప్రశాంత్, మధు, చంద్రమోహన్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షులు దయాకర్**

ప్రభాతవార్తఏటూరు నాగారం ఆగస్టు 25



చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమా లను ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించాలని చాకలి ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పర్వతాల దయాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో వై జంక్షన్ లో ఇటీవల ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆదివారం విగ్రహ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన రజక సంఘం సభ్యులు పర్వతాల దయాకర్ ను అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షులుగా చింతలపల్లి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మడిగల సురేష్, ప్రచార కార్యదర్శులుగా చింతలపల్లి విక్రం, శంకరపు కోటేశ్వరరావు, ఉప్పాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముక్కెర లాలయ్య (పీఎం) కార్యవర్గ సభ్యులుగా పాశం యాకయ్య, కుదురుపాక సత్యం, మాటూరు కొండయ్య, కొప్పెర్ల నారాయణ, సోమారపు సత్యనారాయణ, నల్ల తీగల రమేష్, మాదారపు నాగేష్, పుణ్యం ప్రశాంత్, పుణ్యం కిరణ్, ముక్కెర రవి, గడ్డం చిరంజీవి, ముక్కెర నరేష్ గౌరవ సలహాదారులుగా పర్వతాల సమ్మయ్య, చింతలపల్లి వెంకటేశ్వర్లు, పర్వతాల లాలయ్య, ముక్కెర లాలయ్య (లడ్డు), ముక్కెర లాలయ్య (మాజీ పెద్దమనిషి), పర్వతాల బిక్షపతి, ముక్కెర బిక్షపతి, పర్వతాల రాంబాబు, ముక్కెర నాగభూషణంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సంవత్సరం క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని, ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్మించడానికి తన వంతు బాధ్యతగా కార్యక్రమంను తూచా తప్పకుండా నిర్వహిస్తానని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వను న్నట్లు ఆయన తెలిపారు. నిర్వాహన కమిటీకి సంఘ సభ్యులందరూ సహాయ సహకారాన్ని అందించాలని సందర్భంగా ఆయన కోరారు.

## బి.పి మండల్ స్పూర్తితో రాజకీయ రిజర్వేషన్లు సాధిద్దాంఐక్య ఉద్యమాలతోనే

*ఆగస్టు 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: వేల ఏండ్లుగా భారతదేశ సమాజ అభివృద్ధి కోసం ఎనలేని సేవ చేసిన బి.సి ల హక్కులు, అధికారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని, మహానీయులు బి.పి మండల్ స్పూర్తితో పోరాడి రాజకీయ రిజర్వేషన్లు సాధించాలని బి.సి ఇంటలెక్చువల్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతి సందర్భంగా సామాజికన్యాయం రాజకీయ పార్టీలు అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్ లో సోమవారం ఇంటలెక్చువల్స్ ఫోరం ఆద్వర్యంలో మండల పరుశరాములు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమం మొదలు దేశంలో జరిగిన ఎన్నో ఉద్యమాల్లో బి.సి లు



పాల్గొన్నారని, ఐక్య ఉద్యమాల ద్వారానే తెలంగాణ సాధ్యమైందని, పార్టీలకు, కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేసిన నాడే బి.సి లకు సామాజికన్యాయం జరుగుతుందని అన్నారు. బి.సి సమాజం నుండి ఎదిగిన వారు బి.సి హక్కుల కోసం త్యాగపూరిత ఉద్యమాలు చేయాల్సిన అవసరముందని అన్నారు.

## ఆయన ఆశయాలను సాధించాలి

*హనుమకొండ ప్రభాతవార్త, :*

వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి వేడుకలను ఖిఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ఖి హనుమకొండ వారి ఆధ్వర్యంలో మాస్టర్ జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సందర్ రాజు మాట్లాడుతూ, 80వ దశకంలోనే బీపీ మండల్ బీసీలు ఉన్నతంగా ఎదగడానికి సుమారు 40 ప్రతిపాదనలను తన కమిషన్ ద్వారా



సమర్పించారని, కానీ వాటిలో కేవలం ఒకటి మాత్రమే అమలులోకి వచ్చిందని తెలిపారు. మొదటి నుంచి కూడా బీసీలకు న్యాయం జరగడం లేదని, కాబట్టి బీసీలందరూ రాజకీయాలకు, కులాలకు అతీతంగా ఏకమై తమ జాతి గౌరవాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. చిర్రా రాజు, బోనగని యాదగిరి గౌడ్, డాక్టర్ విజయలక్ష్మి త్రి, తాడిశెట్టి క్రాంతి కుమార్, వాద్నాల నరేందర్, పాక ఓం ప్రకాష్, మోనిక తదితరులు మండల్ సేవలను స్మరించుకొని, బీసీల ఉన్నతికి అవసరమైన మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అధ్యక్షత వహించారు. వొడితెల రాము కార్యక్రమం ముగింపు నివేదికను అందించారు.

## ధర్మస్థలి సంఘటనలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలి

*ఆగస్ట్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:కర్ణాటకలోని ధర్మస్థలి లో జరుగుతున్న సంఘటనలపై సుప్రీంకోర్టు సుమోటో గా స్వీకరించి విచారించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం సాయంత్రం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కో కన్వీనర్ రాధ,



ఐద్వా రాష్ట్ర నాయకురాలు నలిగంటి రత్నమాల, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, సి ఎల్ సి నాయకులు జయంత్, డిటిఎఫ్ నాయకులు ఉప్పలయ్య తదితరులు మాట్లాడుతూ సిట్ విచారణలో ధర్మస్థలి ప్రాంతంలో తను వందలాది శవాలను పాతిపెట్టాలని చెప్పిన శానిట శానిటరీ కార్మికుడు తన వాంగ్మూలాని వెనక్కి తీసుకోవడం ఇంకా ఆయనపై ఒత్తిడి కారణంగానే జరిగిందని వారు ఆరోపించారు

## బీసీల ఆరాధ్యుడు బిపి మండల్

*ఆగస్టు 25, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్*

: బీసీల ఆరాధ్యుడు బిపి మండల్ అని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మండల్ జయంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. మొదట బీపీ మండల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బిందేశ్వర్ ప్రసాద్ మండల్ కమిషన్ సిఫార్సు ప్రకారం విద్య, ఉద్యోగాల్లో ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ లభించాయని అన్నారు. ఓబీసీల కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు అని కొనియాడారు. బిపి మండల్ జయంతి సందర్భంగానైనా రాజ్యాంగపరంగా రావాల్సిన బీసీ ల హక్కుల



కోసం పోరాడుదామని పులి రజనీకాంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు బుద్దె వెంకన్న, మూటిక రాజు యాదవ్, అభిలాష్, కోటి, రాజ్ కుమార్, రాజు, మనోజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజించాలి

*పరకాల ఆగస్ట్ 25 (ప్రభాత వార్త)*



పర్యావరణాన్ని రక్షి ంచేందుకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సూచించారు. సహజమైన మట్టితో చేసిన విగ్రహాలను పూజిస్తే పర్యావరణానికి పాటుపడినట్లేనని అన్నారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడంలో పరకాల పట్టణం రాష్ట్రంలోనే ముందుండాలని ఆకాంక్షి ంచారు. నేడు పర్యావరణం కలుషిత కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, మట్టి విగ్రహాలు పూజించటం ఆ తరువాత నీటిలో నిమర్జనం చేసేటప్పుడు ఎటువంటి రంగులు హంగులు లేకుండా ఉండడం వలన నీటికి పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు అన్నారు , అందరూ మట్టి విగ్రహాలను పూజించడం ఆదర్శంగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో

## ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో ఫాతిమా విద్యార్థుల జయభేరి

*ఆగస్ట్ 25, ప్రభాతవార్త,*

కాజీపేట :ఆదివారం హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం యూసఫ్ గూడా లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ కిజామి స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థినిలు17 బంగారు పతకాలు వెండి పతకాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థినులను ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ సిస్టర్ అరుణ ఉపాధ్యాయ బృందం కిజామీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ జి ధనరాజ్ ఇన్స్ట్రక్టర్ విజయ్ అభినందించారు.



## కాంగ్రెస్ కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

*ఆగస్ట్ 25 (ప్రభాత వార్త)*



రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెపుతారని మాజీ వైస్ ఎంపీపి , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధు సుధన్ రెడ్డి అన్నారు. సోమవారంమండలంలోని మల్లక్క పేట, వెల్లంపల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలోపాల్గొని మాట్లాడారు. సంపన్న వర్గాలకు కొమ్ముగాస్తున్న ఈ దివాలాకోరు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలు అమలు చేయకుండ, మాది ప్రజా పరిపాలనఅని అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. యువతను మోసం చేసిన కాంగ్రెస్ ను రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు. రైతుల యూరియా కష్టాలు తీర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వమని ఎద్దేవ చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హయాంలో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశామన్నారు.

## అభివృద్ధే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ధ్యేయం

*పరకాల ఆగస్ట్ 25 (ప్రభాత వార్త)*



పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కోయ్యడ శ్రీనివాస్ అన్నారు .సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మహిళ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, గృహజ్యోతి వంటి తదితర పథకాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పరకాల పట్టణ రూపు రేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిషలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సోధా అనిత రామకృష్ణ, ఎండి రంజాన్ అలీ, చిన్నాల గోనాథ్, మెరుగు శ్రీశైలం గౌడ్, సదానందం గౌడ్, మడికొండ సంపత్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పావుశెట్టి సునీల్, బుర్ర రాజమోళి, దుబాసి వెంకటస్వామి, ఎకు రాజు, నల్లెల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల బిక్ష బీపీ.మండల్ చలువే

*పరకాల ఆగస్ట్ 25 (ప్రభాత వార్త*



)బీసీ రిజర్వేషన్ల బిక్ష బీపీ.మండల్ చలువేనని మహాత్మా జనాధికార సమితి ఫౌండర్ అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే అన్నారు. బీసీ మండల్ (బింధ్యేశ్వరి ప్రసాద్ మండల్) 107వ జయంతి వేడుకలను గీసుకొండ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ.. బీపీ మండల్ 40 సూత్రాలు ప్రవేశపెడితే 1990లో ఆనాడు ప్రధాని వీపీ సింగ్ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 39 సూత్రాల సాధనకు బీసీలు ఏకమై పోరాటం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఓబీసీలు విద్యా ఉద్యోగ రంగాల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు నాడు బీపీ మండల్ చైర్మన్ గా ఉన్నప్పటివేనని కొనియాడారు. బీసీలను నిరక్ష ్యం చేస్తే ఏ రాజకీయ పార్టీ మనుగడ సాధించలేదని అన్నారు. ఎవరు ఓటు వేస్తే అధికారంలోకి వచ్చాం... పాలిస్తున్నామో ప్రభుత్వం ఆలోచించాలని, దేశంలో మెజారిటీ ప్రజలను బీసీలను అన్ని ప్రభుత్వాలు అణచివేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గండూరి కరుణ, తాబేటీ సదానందం గౌడ్, సారం పెల్లి మల్లారెడ్డి, ముత్తినేని జయంత్, మామిండ్ల సమ్మిరెడ్డి, విరారెడ్డి, చాపర్తి సాంబయ్య, చినగారి యాకుబ్, చాపర్తి కొమురమ్మ, సరోజన, బొందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మట్టి విగ్రహాలనే పూజించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**అధికారులకు మట్టి గణపతుల పంపిణీ చేసిన కలెక్టర్**

**మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ను ఆవిష్కరణ**

వరంగల్ జిల్లా బ్యూరో, 25 ఆగస్టు,ప్రభాత వార్త

నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్లో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్ను



ఆవిష్కరించి, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాపులు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.తెలంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రెండు వేల మట్టి గణపతులను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి ,, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీపిసిసి అధ్యక్షుడు దిష్టిబొమ్మ దగ్ధం

**అడ్డుకున్న పోలీస్ సిబ్బంది**

భీమదేవరపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త:



ముల్కనూర్ లో బిజెపి కార్యకర్తలు టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సోమవారం రోజున మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న యత్నం లో స్థానిక ఎస్సై రాజు , పోలీస్ సిబ్బంది అడ్డుకొని బిజెపి కార్యకర్తలు అరెస్టు చేసి ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు . అనంతరం మండల బిజెపి అధ్యక్షులు



మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఎంపీ, ఎమ్మెల్యే పదవి ఉన్నట్లుగా పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారని దమ్ముంటే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి చూపించాలని కేంద్ర సహాయక మంత్రి ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు ప్రేమతో గెలిపించాలని, మీలాగా దొంగ ఓట్లతో గెలవలేదని ఎంపీ బండి సంజయ్ విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ సీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమురయ్య అయితే సాయి దొంగల రానా ములుగు సంపత్ కంకల సదానందం సింగం రాజేందర్ కుక్కి సవైకుంఠం సొప్పరి నవీన్ జక్కన్న పల్లి శ్రీకాంత్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎల్కతుర్తిలో టీపీసిసి అధ్యక్షులు దిష్టి బొమ్మ దహనం

**ప్రజాహిత యాత్ర కాదు రైతుల గోస చూడాలి**

**బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలకేంద్రంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యములో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు బండి సంజయ్ పై చేసిన వాక్యాలను నిరసనగా మండల కేంద్రంలో దిష్టిబొమ్మదహనం చేశారు అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాహితయాత్ర కాదు పిచ్చియాత్ర అని రైతులకు సరైన పద్ధతిలో యూరియా అందించక అరి గోస పడుచున్నారానీ వారిని పట్టించుకోకుండా మహేష్ కుమార్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు రోడ్ యాత్ర చెయ్యడం విడ్డూరం అని మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు ప్రజాహిత పాదయాత్రలో భాగంగా కరీంనగర్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బండి సంజయ్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనిక్కి తీసుకోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలక క్షమాపణ చెప్పాలని. ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# ఓయుకు వచ్చే నైతికహక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా కనీసం ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఏ మొహం పెట్టుకుని ఉస్మానియా గడ్డకు వస్తున్నావని విద్యార్థి నాయకులు బిఆర్ఎస్వీ ఇంచార్జి డా. జెట్టి రాజేందర్, జాగృతి జిల్లా అధ్యక్షులు డా. శ్రీశైలం, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్ నిప్పులు చెరిగారు. నిర్బంధాల నడుమ చేసే పాలన మీ ప్రభుత్వ వినాశనానికే అంటూ హిత బోధచేశారు. అధికారంకోసం యువతను రెచ్చగొట్టి, గద్దెనెక్కినంక రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను నయవంచన చేసిన వంచకుడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. విద్యకు బడ్జెట్ కేటాయింపులు 15శాతానికి పంచుతానన్న హామీ అమలు చేయకుండా, విశ్వవిద్యాలయల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కేవలం మాటలతో కాలయాపన చేయడం తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఒక్క మంచి పని లేదని వారు విమర్శించారు. అధికారం కోసం 420 హామీలు ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. విజ్ఞులైన తెలంగాణ విద్యార్థులు, సమాజం ఈ దగాకోరు పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

# వెహికల్ ట్రాకింగ్ ఆప్‌పై శానిటరీ ఇన్స్పెక్టర్లకు అవగాహన అవసరం

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఐసిసిసి కేంద్రం లో వెహికల్ ట్రాకింగ్ తీరు పరిశీలన**

**వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వెహికల్ ట్రాకింగ్ అప్లికేషన్(ఆప్) పై శానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన అవసరం అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రం ను కమిషనర్ ఆకస్మికం గా సందర్శించి వాహనాల ట్రాకింగ్ తీరును అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్లకు వెహికల్ ట్రాకింగ్ ఆప్ పై అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని నగర పరిధిలో ఉన్న అన్ని శానిటేషన్ వాహనాలను ఐదు జోన్లుగా విభజించి ఆయా జోన్లకు సానిటరీ ఇన్స్పెక్టర్ తో పాటు ఒక ఆపరేటర్ ను కేటాయించి సానిటేషన్ కు చెందిన వాహనాలు పనిచేస్తున్నాయా? లేదా? అట్టి వాహనాల కదలికలు గమనించాలని ఒక వేళ వాహనం లో కదలిక లేకపోతే ఎందుకు కదలడం లేదో అందుకు గల కారణాలను విశ్లేషించాలని ఒకవేళ మరమత్తులు అవసరమా తదితర విషయాలు నమోదు చేసుకోవాలని అన్ని శానిటేషన్ వాహనాల కండిషన్ (స్థితిగతులు)నమోదు చేసుకొని మంగళవారం లోగా సమగ్ర సమాచారం తో కూడిన రిపోర్ట్ తనకు అందజేయాలని కమిషనర్ అన్నారు. వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ... హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇటీవల రెండు పడక గదుల ఇండ్లు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో గుడిసెలను తొలగింపజేసిన క్రమంలో అక్కడ సానిటేషన్ కు సంబంధించిన వాహనాలను పార్కింగ్ చేయాలని కమిషనర్ సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత డి ఈ లు కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ ఏ ఈ లు సరిత ఫణి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మందుల దుకాణాల తనిఖీ

భీమదేవరపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో మందుల షాపులపై డ్రగ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముల్కనూర్ లోని 6 షాపులపై తనిఖీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ 1940 యాక్టివ్ ప్రకారం సదరు మెడికల్ షాపులు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అని తనిఖీ చేసి ఎం టీ పీ కిట్లు అనధికారికంగా విక్రయాలు జరుగుతున్నట్లు, డిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలు, రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడం, పై సంబంధిత మెడికల్ షాపులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. కేసు నమోదైన షాపులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.






# మట్టి వినాయకులనే పూజిద్దాం

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పిలుపు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : వినాయక చవితి పండుగరోజున పూజకు మట్టి ప్రతిమలను వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో మట్టివినాయక ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్న ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. వినాయకచవితి పండుగ పురస్కరించుకుని పూజ ఉపయోగించే మట్టి వినాయక ప్రతిమలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు మట్టి



వినాయకప్రతిమలనే వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ సునీత ఆధ్వర్యంలో సరఫరా చేసిన రెండువేల మట్టివినాయక విగ్రహాలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. పాలకుర్తిలో 300మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశామని, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 500, కలెక్టర్ కార్యాలయంలోను, జనగామ మున్సిపాలిటీ ద్వారా మిగతా ప్రతిమలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రంగులవినాయక ప్రతిమలను నిమజ్జనంరోజున నీటిలో వేయడం ద్వారా నీటిలోని క్రిమి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున మట్టిప్రతిమలను వినియోగించి జలకాలుష్య నివారణలో భాగస్వా ములు కావాలన్నారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో మండపాల వద్ద విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్ మానస, జిల్లా బిసి సంక్షేమాధికారి రవీందర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బెన్స్ లోమ్

జనగామ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :



జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్‌గా సోమవారం బెన్స్ లోమ్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాసాను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందచేశారు.

## ఘనంగా బీపీ మండల్ జయంతి ఉత్సవాలు

జనగామ కల్చరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో బీపీ మండల్ జయంతి సందర్భంగా సోమవారం ఆయన ఉత్సవాలను మ్యాక సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రెండవ బీసీ కమిషన్ రికమెండ్ చేసిన సిఫారసులను వెంటనే అమలు చేయాల్సిందిగా కోరడం జరిగిందని, బీసీ జనగణమన చేసి జనాభా ప్రాతిపదికన చట్టసభలలో రిజర్వేషన్ అమలు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు భైరగోని యాదగిరిగౌడ్, మేకల కళింగరాజు, వరాల రమేష్‌యాదవ్, రెడ్డబోయిన రాజు ముదిరాజ్, సింగారి ప్రశాంత్‌యాదవ్, పగడాలనర్సయ్య, కాచ భాస్కర్, వెంకిర్యాల రవి, నిమ్మల స్వామి, ఒరుగంటి తిరుపతి, దాసరి శేఖర్, బొల్లం సంపత్, నరేందర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న సీఎం

జనగామ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :



విద్యారంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి భ్రష్టుపట్టిస్తున్నాడని జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో కార్తిక్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని, పేదవిద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజురీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారన్నారు. ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలుచేస్తూ కళాశాలకేంద్రాలు వ్యాపారకేంద్రాలుగా మారిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వము ఇకనైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్‌పాయిజన్లు అవుతున్నా పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడని, హాస్టళ్లకు పక్కాభవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర నాయకులు తోట హృతిక్‌సాయి, ఏబీవీపీ నగర కార్యదర్శిసాయి, జిల్లా నాయకులు మహేందర్, కనకరాజు పాల్గొన్నారు

## ఊరూరా పండుగలా పనుల జాతర

- మండలంలో నాలుగుకోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :



నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం మాత్రమేనని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండలంలోని గబ్బేట గ్రామంలో 20లక్షల ఎస్సీపి నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, 10లక్షల ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన అలాగే 20లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కంచనపల్లి గ్రామంలో 25లక్షల ఎస్సీపి నిధులతో సిసిరోడ్ల నిర్మాణానికి, 20లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో 50లక్షల ఎస్సీపి నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రఘునాథపల్లి గ్రామంలో 20లక్షల ఎస్సీపి నిధులతో సిసిరోడ్ల నిర్మాణానికి, కుర్చపల్లి గ్రామంలో 40లక్షల ఎస్సీపి నిధులతో సిసిరోడ్ల నిర్మాణానికి, 20లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రఘునాథపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఒక్క రఘునాథపల్లి మండలానికే ఎస్సీపి నిధులద్వారా ఎస్సీకాలనీలలో సిసిరోడ్ల నిర్మాణానికి 4కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఈజీఎస్ కింద 2కోట్లు మంజూరు అయ్యాయని పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అలాగే నియోజకవర్గంలోనే ఎక్కువగా రఘునాథపల్లి మండలానికి 561ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని, రఘునాథపల్లి మండల కేంద్రంలో అన్ని పనులకు కలిపి త్వరలోనే కోటి రూపాయలు మంజూరు చేస్తానని హామీఇచ్చారు. అలాగే ఎంపీ నిధుల నుండి మహిళా కమ్యూనిటీహాల్ భవనానికి 10మంజూరు చేయిస్తానని, రెండవవిడతలో మరో 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. రఘునాథపల్లి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని, కానీ అన్ని పనులు ఒకేసారి చేయాలేమని, దశల వారీగా పనులన్నింటిని పూర్తి చేసుకుందామని వివరించారు. 900కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఘనపూర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్‌కు కెనాల్ సిసి లైనింగ్‌కు 150కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు 200కోట్లు, 100పడకల ఆస్పత్రికి 46కోట్లు, రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి 26కోట్లు, 3వేల 500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 175కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ నుండి 10కోట్లు, ఈజీఎస్ నుండి 10కోట్లు, సిఆర్ఆర్ నుండి 14కోట్లు, ఎస్డీఎఫ్ నుండి 10కోట్లు ఇలా మొత్తం 900కోట్ల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయని వివరించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, మాసంపల్లి లింగాజీ, కోళ్లరవి గౌడ్, బొల్లంఅజయ్, బోనాసి క్రాంతి కుమార్, మేకల నరేందర్, ఆర్డీవో గోపీరామ్, డీఆర్ డీఏ పీడీ, తహసీల్దార్, ఫణి కిషోర్, ఎంపిడివో గార్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :



ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి సమగ్రంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) బెన్షా లోమ్, (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలసి కలెక్టర్ ప్రజలవద్ద నుండి 74దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి సమగ్రంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ గ్రీవెన్స్‌డే లో జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ కొమరయ్య, కలెక్టరేట్ ఏ.వో. శ్రీకాంత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి జితేందర్‌రెడ్డి విరాళం

బచ్చన్నపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని కేశిరెడ్డిపల్లెలో ఏర్పాటు చేయనున్న చాకలి ఐలమ్మ, విగ్రహ నిర్మాణంకోసం ఇమ్మడి జితేందర్ రెడ్డి తనవంతు సాయంగా రూ. 30వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో మామిడాల ప్రభాకర్, లక్ష్మణ్, చెన్నయ్య, దుర్గాప్రసాద్, మహేష్, బిక్షపతి, పరిషయ, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

రైతులకు సరైన సమయంలో యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నల్లబెల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా యూరియా కొరత పైన నిర్వహిస్తున్న ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. నల్లబెల్లి మండలంలో రైతులు యూరియ కోసం అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు



రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారు. నల్లబెల్లి మండలంలో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. మేడపల్లి పాక్స్ సెంటర్లో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డ రైతు నునావత్ కిషన్ గాయపడి హాస్పటల్లో అడ్మిట్ అయినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 సంవత్సరాలు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాలేదన్నారు. మండలంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి రైతును అందుకున్నదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కావాలనే ఉద్దేశంతో మండలంలో ఉన్న వ్యవసాయ అధికారులు యూరియాను కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇస్తూ, సామాన్య రైతులను ఇబ్బంది పడుతున్నారు. రైతులు 10 ఏండ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి రైతులువచ్చారు. రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, డాక్టర్ బానోతు సారంగపాణి, పిఎసిఎస్ ఛైర్మెన్ చెట్టుపల్లి మురళీధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి, క్లస్టర్ ఇంచార్జి లు ఇంగ్లీ శివాజీ , మామిళ్ళ మోహన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు, రైతు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చాలని రాహుల్‌గాంధీకి లేఖలు

**నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి అన్న ఆధ్వర్యంలో ఉద్యమకాలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని రాహుల్ గాంధీకి లేఖలు రాసే కార్యక్రమాన్ని నెక్కొండ పట్టణంలో ప్రారంభించారు. 2023 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని గతంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకాలను పట్టించుకోలేదు ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు 18 నెలలైనా కూడా ఉద్యమకాలను పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా కూడా ఉద్యమకారులకు స్పష్టమైనటువంటి హామీ ఇచ్చి ఉద్యమకాలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని రేవంత్ రెడ్డి గారికి మరియు రాహుల్ గాంధీకి కూడా




మేము తెలియజేస్తా ఉన్నాం అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాలలో ఈ కార్యక్రమం జరుగుతా ఉంది ఈరోజు మీనాక్షి నటరాజను కూడా వర్ధన్నపేటకు రావడం జరుగుతుంది ఆమెను కూడా కలిసి ఉద్యమకాలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని విజ్ఞాన విజ్ఞాపన పాత్రని ఇవ్వడానికి మేము బయలుదేరుతున్నాం ప్రతి ఉద్యమకారుని గుర్తించడానికి ఒక కమిటీ వేయాలి ఉద్యమకానికి 250 గజాల స్థలం ఇవ్వాలి జార్ఖండ్ తరహాలో నేలకు 25000 పెన్షన్ సౌకర్యం కల్పించాలి పదివేల కోట్లతోటి ఉద్యమకారులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలిఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ ఉద్యమకారుల ఫోరం ఆర్ఆర్బి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు జలగం రమేష్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు మరియు ధోనికి రవి యాదగిరి పరకాల బిక్షపతి కత్తుల సదానందం కోమల్ రెడ్డి కోరుకొండ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

**ఎంఎస్ఎఫ్. ఎమ్మార్పీఎస్**

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ పెన్షన్దారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి పెన్షన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న గీసిగొండ మండలం ఊకల్ ఎస్ ఎస్ గార్డెన్ లో జరిగే పెన్షన్ దారుల సన్నాక సదస్సును విజయవంతం చేయాలని ఎం ఎస్ ఎఫ్. జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ. ఎమ్మార్పీఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు కొలకనూరి నిరంజన్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం హడాక్ కమిటీ మండల అధ్యక్షులు పరికిరత్నం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిద్దు మాదిగ నిరంజన్ మాదిగ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీని



అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలకు దగ్గరికి వస్తున్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు 6000 వృద్ధులకు 4000 వితంతువులకు 4000 ఒంటరి మహిళలకు 4000 చేనేత కార్మికులకు 4000 బీడీ కార్మికులకు 4000 గీత కార్మికులకు 4000 ఫైలేరియా బాధితులకు 4000 రక్తహీనత కండరాల క్షీ ణత వ్యాధిగ్రస్తులకు 15వేల రూపాయలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతినెల పెన్షన్ రూపంలో అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ హామీని నెరవేర్చడం కోసం వచ్చే నెల 9న వికలాంగులు వృద్ధులు వితంతువుల చేయుత పెన్షన్ దారుల మహాగర్జన యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ఈనెల 28న జరుగు పెన్షన్ దారుల సన్నాక సదస్సుకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఈ సన్నాక సమావేశాన్ని అన్ని రకాల పెన్షన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. బీహెచ్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు పరికి కోర్నల్.అరుణ్. స్థానిక నాయకులు పెన్షన్దారులు

## నర్సంపేట వార్త

## రైతులకు యూరియా అందించడంలో పాలకులు విఫలం

**దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



రైతులకు యూరియా అందించడంలో పాలకులు విఫలం అయ్యారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో పంటలకు కావాల్సిన యూరియాను సప్లే చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు యూరియా కోసం సొసైటిల వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. రైతులకు సరిపడ యూరియా అందించే వరకు బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందన్నారు. ధర్నా చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి చొరవతో ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పిండి కుమారస్వామి, సింగతి రాజన్న, శంకేషి కమలాకర్, తోటకూరి రాజు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, గుండెకారి రంగారావు, కామిశెట్టి ప్రశాంత్, నరేందర్‌నాయక్, ఒడేటి తిరుపతిరెడ్డి, నగనబోయిన తిరుపతియాదవ్, తెప్ప శంకర్, బండి జగన్నాదం, తుమ్మలపల్లి మహేందర్, అనిల్, కొలిపాక చంద్రమౌళి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భిణీస్త్రీలకు, బీపీ షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దన్నారు. దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు తప్పకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, హెచ్‌వి సంధ్యారాణి, ఏఎన్‌ఎంలు కత్తి సరస్వతి, రజిత, ప్రభావతి, బుజ్జమ్మ, కోమల, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి**

**ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట**

**చేసిన అభివృద్ధినీ చూపాలంటూ సవాల్**

**సమస్యల పరిష్కారం కోసం**

**తాహా సిల్దార్‌కు వినతి**



**చిట్యాల, ఆగస్టు 25 ప్రభాతవార్త :**

భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి దర్శనమిస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా మండల కేంద్రం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో గద్దెనెక్కి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. మండలం నుండి తరలించిన అంగన్ వాడి హెడ్ ఆఫీస్ ను తిరిగి మండల కేంద్రానికి తీసుకురావాలని కోరారు. శిథిలావస్థకు చేరుకున్న నాపాక ఆలయానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వరికోలుపల్లి, కుమ్మరిపల్లి రైతులకు పట్టేదారు పాసుపుస్తకాలను అందించాలని, మండల కేంద్రంలో సులబ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న మినీ స్టేడియాన్ని పూర్తి చేయాలని, ఐటిఐ కళాశాల తో పాటు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని తెలిపారు. సివిల్ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ఫైర్ స్టేషన్ ను మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత హామీలు తప్ప అభివృద్ధి లేదని మండిపడ్డారు. అభివృద్ధి జరిగితే అది ఎక్కడ జరిగిందో నిరూపించాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని తాహా సిల్దార్ ఇమామ్ భాష షేక్ కు ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషీ ధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమోళి గౌడ్, లింగంపల్లి ప్రసాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్, పెండెల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రె శశి, దేశెట్టి గోపాల్, సీనియర్ నాయకులు మైదం శ్రీకాంత్, తీగల జగ్గయ్య, చెక్క నరసయ్య, సయ్యద్ గాలిఫ్, మండల మొగిలి, గజనాల రవీందర్, శ్రీ పెల్లి అనిల్, కోపగాని స్వామి, శ్రీహరి, సంపత్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, కత్తుల ఐలయ్య, సారంగపాణి, చింతల రాజేందర్, అనుప మహేష్, వివేక్, తొట్ల మహేష్, చందు, మార్త అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెం

**భూపాలపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెం కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడిదల సమ్మయ్య కోరారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల నుండి 35 శాతం వాటాను కార్మికులకు ప్రకటించి తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పని నుంచి మినహాయింపు ఇవ్వాలని నూతన బొగ్గు గనులను చేపట్టడం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని కోరారు. సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమాలను చేపట్టనున్నట్లు బడితల సమ్మయ్య వెల్లడించారు. సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28 భూపాలపల్లి ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్ల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టడం జరుగుతుందనీ అదేవిధంగా ఈనెల 29 న ఏరియా వారిగా ఆందోళన కార్యక్రమంలో చేపడతామని వెల్లడించారు.

## సెప్టెంబర్ 3న కార్మిక పోరాట బహిరంగ సభ

**భూపాలపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ బి ఎం ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మూడున కార్మిక పోరాట బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సారంగపాణి వెల్లడించారు. ఈ బహిరంగ సభకు బిజెపి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, బి ఎం ఎస్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి తదితర నాయకులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం బిజెపి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ను హైదరాబాదులో కలిసి బహిరంగ సభకు హాజరు కావాలని కోరడం జరిగిందన్నారు. సింగరేణి పరిశ్రమ పరిరక్షణకు కార్మిక హక్కుల సంరక్షణ కోసం దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో భాగంగా సింగరేణి పరిశ్రమ ప్రగతికి, సంస్థ భవిష్యత్తు, నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు, కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ బిఎంఎస్ ఆధ్వర్యంలో ఈ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి పట్టణంలో సెప్టెంబర్ మూడున నిర్వహించే బహిరంగ సభకు కార్మికులు కార్మిక కుటుంబాలు సింగరేణి ప్రభావిత ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు దుస్స భాస్కర్, బోడకుంట శ్రీధర్, చల్ల వేణు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా నూతన పదవుల పట్ల హర్షం

**భూపాలపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక బి.ఎం.ఎస్ కార్యాలయంలో బిజెపి జిల్లా నూతన పదవులు వచ్చిన సందర్భంగా సన్మాన కార్యక్రమం స్థానిక బిజెపి నాయకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన బిజెపి స్థానిక నాయకులు జిల్లా పార్టీలో ప్రముఖ పదవులు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నేతలు నూతనంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దొంగల రాజేందర్ మరియు నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునెందర్, రూరల్ మండల అధ్యక్షుడు పులి గుజ్జరాజు కు భూపాలపల్లి స్థానిక బిజెపి నాయకులు బి.ఎం.ఎస్ కార్యాలయంలో ఘనంగా పూల పుష్పం ఇచ్చి శాలువాలతో సన్మానించడం జరిగింది. స్వీట్స్ పంపిణీ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భట్టు రవి, కంబాల రాజయ్య, కంచం నరసింహమూర్తి, అజ్మీర రాజు నాయక్, జంజాల సురేష్, తుమ్మేటి దామోదర్, బాణాల మధు, ఆవుల సంతోష్, తాండ్ర హరీష్, తోట్ల స్వామి, సిలోజు సాగర చారి పాల్గొన్నారు.

## పౌరసరఫరాల శాఖ గోదాం ఇన్ ఛార్జ్ గా ప్రేమ్ కుమార్

**శాలువాలతో ఘనంగా సత్కరించిన హ మాలీలు**

**చిట్యాల, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పౌరసరఫలాల శాఖ గోదాం ఇన్చార్జిగా తాహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ బందెల ప్రేమ్ కుమార్ నియమించబడినాడు. గతంలో ఇక్కడ పనిచేసిన గంగాధరి రాజు హనుమకొండ జిల్లా కు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రేమ్ కుమార్ నూతన ఇన్ ఛార్జ్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రేమ్ కుమార్ ను హమాలీలు స్వీట్లు పంపిణీ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు సరి గొమ్ముల సురేష్, బండారి మధుకర్, కటుకూరి కుమార్, శీల పాక నాగరాజు, గుర్రపు నాగరాజు, ముత్యాల మొగిలి, కట్టుకూరి హరీష్, ఆరేపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కు సన్మానం

**రేగొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త :**



మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి సన్మానం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ కమలాకర్ ను శాలువాతో సన్మానించి పురస్కారం అందజేసింది. రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షులు మల్లెబోయిన స్వామి, మండల ఫోటోగ్రాఫర్స్ చుక్క ప్రశాంత్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్, మైస బదుషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యముతో స్వాతంత్ర్య సమరయోధుడు మృతి

**చిట్యాల, ఆగస్టు 25 ప్రభాతవార్త:**



మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు భావన ఋషి (90) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. భావన ఋషి భౌతిక గాయానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు.

# యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందుల్లో రైతులు

**-కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్**



మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు25,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పదేళ్లలో ఇంతటి సంక్షోభం ఎప్పుడూ చూడలేదన్నారు. తక్షణమే జిల్లాకు తగినంత యూరియా నిల్వలు వెంటనే సరఫరా అయ్యేలా చూసుకోవాలని అదేవిధంగా జిల్లాలో ఉన్న వేల ఎకరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా కొరతను పరిష్కరించడంలో ఆలస్యం జరిగితే పంట ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. యూరియా తెప్పించి రైతులకు సక్రమంగా పంపిణీ జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.


మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు


## సీజనల్ వ్యాదులు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్**

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు25,ప్రభాతవార్త:



వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రతలు పాటించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎర్రబోడు కాలనీలో డెంద్యూ పాజిటివ్ వచ్చిన బాలుడు స్టీఫెన్‌ను పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ వంటి వ్యాదులు ప్రబలకుండా దోమతెరలు వాడాలని, వేడి వేడి ఆహార పదార్ధాలను తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. కాలనీవాసులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా కాలనీలో టిమోపాస్ బ్లీచింగ్ ఫౌడర్‌ను వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, ఏఎన్ఎం దయావతి, ఆశాలు కళావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**-గార్ల,బయ్యారం సిఐ రవికుమార్**

బయ్యారం,ఆగస్టు25,ప్రభాతవార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని గార్ల,బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన శాంతికమిటీ సమావేశంలో సీఐ మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లు పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావువ్వొద్దని ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడడం, అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం నిషేదమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులందరికి యూరియా అందించాలి

**-వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నాయకుల ధర్నా**

**-బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్**

బయ్యారం,ఆగస్టు25,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి రైతులందరికి యూరియా అందేవిధంగా చూడాలని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు. సోమవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏఈవో నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, బానోత్ లక్ష్మణ్‌నాయక్, రేపాకుల వెంకన్న, జర్పుల శ్రీను, వాంకుడోత్ జగన్, కొండల్ నాయక్, ఇరప రాజేష్, గుగులోతు రామకోటి, పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## తండ్రి పాడెను మోసిన కూతుర్లు

బయ్యారం,ఆగస్టు25,ప్రభాతవార్త:



మండలానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో మరణించడంతో అతని కూతుర్లు పాడె మోసిన విషాదకర సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని సింగారం గ్రామానికి చెందిన సాపావత్ హచ్య(85) ఆదివారం సాయంత్రం మృతిచెందారు. హచ్యకు మగ సంతానం లేకపోవడంతో ఉన్న ఆరుగురు కూతుర్లు కన్నీటి పర్యాంతం అయ్యారు. చివరకు కూతుర్లు బాలి, మాలి, సఖి, లక్ష్మీ, పద్మ, అనితలు తండ్రి పాడెను మోయడంతో స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు. మనవడు భూక్య రవి తాత హచ్య పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## పంచాయతీల్లో ప్రజాపాలన కుంటుపడింది

**-బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**

బయ్యారం,ఆగస్టు25,ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కావడంతో గ్రామపంచాయతీలలో పాలన కుటుపడిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామాల్లో గాలికి వదిలేసిందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం మండలపార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం పనులు చేయడం లేదని, వీదిలైట్లు పెట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, సీజనల్ వ్యాదుల పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి స్థానిక సమస్యలను తీర్చాలేని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సూపరింటెండెంట్ దైవదీనంకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ గోపి, విశ్వేశ్వరరావు, బానోత్ శ్రీను, రామారావు, చంద్రయ్య, క్రాంతి, ఉపేంద్ర, మహేష్‌కుమార్, వీరబాబు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు25,ప్రభాతవార్త:



పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ 1న నిర్వహించే సిపిఎస్ రద్దు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిజిఈజెసి చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని టిఎన్‌జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉదయం 10గంటలకు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపి అనంతరం హైద్రాబాద్‌లో జరిగే కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలన్నారు. సెక్రటరి జనరల్ మహ్మద్ రఫి మాట్లాడుతూ సెప్టెంబర్ 8న ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే బస్సుయాత్రలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో మల్లారెడ్డి, కల్లెం వెంకటరెడ్డి, యాకుబ్, కొప్పు ప్రసాద్, ఆవునూరి రవి, రవీందర్, రోహిత్‌కుమార్, లక్ష్మీకాంత్, సింగు రమేష్, ముబీన్ అహ్మద్, భరత్ రమేష్, మురళి, రవీందర్ పాల్గొన్నారు.

## నిప్పులు కక్కుతున్న ఆకాశం

**-ఆకాశంలో ఎర్రటి మబ్బుల కనువిందు**

చిన్నగూడూరు,ఆగస్టు25,ప్రభాతవార్త:



వాతావరణంలో చోటుచే సుకుంటున్న మార్పులతో ఎప్పుడు ఎలా ఉంటుందో అర్ధంకాని పరిస్థితి నెలకొంది. చిన్నగూడూరు మండలకేంద్రంలో సోమవారం సాయంత్రం వేళ నిప్పులు కక్కుతున్నట్లు కనిపించే మబ్బులు నింగిలో ఎర్రటి, పసుపు వర్ణపు మబ్బుల దృశ్యాలను వార్త పేపర్ విలేకరి క్లిక్‌మనిపించారు. ప్రకృతి ప్రేమికులు ఈ దృశ్యాన్ని తమ సెల్‌ఫోన్‌లలో బంధించారు. గ్రామస్థులంతా ఆశ్చర్యంగా ఈ దృశ్యాన్ని తిలకిస్తున్నారు.

# టిఎల్ఎంతో బోధన విద్యార్థులకు మేలు

నెల్లికుదురు, ఆగస్టు 25, (ప్రభాతవార్త

టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ లతో బోధన విద్యార్థుల్లో అవగాహనను పెంపొందించి ఎంతో మేలు చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు మండల కేంద్రంలోని నెల్లికుదురు ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల స్థాయి టిఎల్ఎం మేళ నిర్వహించారు ఈ సందర్భంగా మేళా కార్యక్రమాన్ని ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు విద్యార్థులకు పాఠ్యాంశాల పైన పూర్తి అవగాహన రావాలంటే తరగతి గదుల్లో కృత్యాధార బోధన జరిగినప్పుడే విద్యార్థులు ఏకాగ్రతతో పాఠ్యాంశాలను వినడంతోపాటు శాశ్వతంగా గుర్తించుకుంటారని అన్నారు వినూత్న బోధన విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందింప చేస్తుందని తెలిపారు



మండల స్థాయి టిఎల్ఎం మేళాలో వివిధ పాఠశాలలకు చెందిన 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు తెలిపారు ఇందులో వి స్వప్న ఎన్ అనిల్ కుమార్ డి రాజశేఖర్ బి నవత ఈ మధుబాబు డి రాజశేఖర్ పి సంధ్య కే ఉమారాణి కె భద్రకాళి ఉపాధ్యాయులు జిల్లా స్థాయి మేళాకు ఎంపికైనట్లు తెలిపారు జిల్లా స్థాయి మేళా కార్యక్రమం నేడు మహబూబాబాద్ లో ఉంటుందని ఎంపిక కాబడిన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా జిల్లా స్థాయి మేళా కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గీత పి జి హెచ్ ఎం మిత్తింటి రవి న్యాయ నిర్ణేతలు ఉపాధ్యాయులు మండల ఎం ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ కంప్యూటర్ ఆపరేటర్ ఏ చూపేందర్ సిఆర్పిలు ఏ. భాస్కరరావు బీ. వీరస్వామి బి కవిత జే కవిత మెసెంజర్ ఆర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నర్సింహులపేట ఆగస్టు 25, ప్రభాత వార్త



ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య అందించడం జరుగుతుందని విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి టి ఎల్ ఎం మేళలో తెలుగు సబ్జెక్టులో ఎంపికైన కొండం సంజీవ, నట్టి శేఖర్ ఎంఈఓ రామ్మోహన్‌రావు అభినందించారు. ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కృత్య మేళకుఉపాధ్యాయులు ఎంపిక

నర్సింహులపేట ఆగస్టు 25, ప్రభాత వార్త



మండలంలోని ప్రాథమిక మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి వివిధ పాఠశాలకు చెందిన పదిమంది ఉపాధ్యాయులను కృత్య మేలకు ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్‌రావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో ప్రాథమిక ఉన్నత ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఎస్జీటీ ఉపాధ్యాయులు తెలుగు ఇంగ్లీష్ గణితం మరియు పరిసరాల విజ్ఞాన సబ్జెక్టులలో ఎగ్జిబిట్స్ మేళలో మండలం నుండి పదిమంది ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరిగే మే మేళలో జి చంద్రకళ ఎంపీపీ ఎస్ గోపతండ బి కృష్ణ నరసింహుల పేట ఎం స్వాతి బొజ్జన్నపేట సిహెచ్ వై ఎల్ నరసింహారావు వంతడపల బి రమేష్ అజ్మీర తండా ఎస్ సంధ్యారాణి జయపురం బి ఏక సాయిలు నర్సింహులపేట ఎన్ శేఖర్ పడమటిగుడెం ఎన్ వరంధాన్ కొక్యతండ కే సంజీవ గోల్ తండా ఇట్టి పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో వీరిని మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో సిఆర్పిలు శేషు కుమార్ రవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 25

మండలంలోని కోమటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కోక్య తండాలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన నిధుల నుండి 5 లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయగా అట్టి పనులను గ్రామ మాజీ సర్పంచ్ నీలం యాకయ్య కొబ్బరికాయ కొట్టి సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చిర్రగోని యాక మూర్తి,నాయకులు గడ్డం యాక మూర్తి,పూజారి కొమురయ్య,మధ్యల బిక్షపతి, నీలం వెంకన్న,ధారావత్ పుల్ సింగ్, ధారావత్ బోజ్యా,సునావత్ వెంకన్న,భూక్య రాజ కుమార్, ధారావత్ నరేష్,ఇస్లావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు హెల్త్ క్యాంపు

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త




జాతీయ క్రీడా దినోత్సవం ఉత్సవాలలో భాగంగా తెలంగాణ క్రీడా శాఖ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వరంగల్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని టివిఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో మిని స్టేడియం నర్సంపేటలో సోమవారం ఉదయం కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఎస్‌జీఎఫ్ఐ సెక్రెటరీ సోనబోయిన సారంగపాణి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ నర్సంపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గండి నర్సయ్య గౌడ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు నర్సంపేట మండల కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామి గౌడ్, డాక్టర్ సాదిక్, కబడ్డీ ఇంచార్జ్ కోచ్ యాట రవికుమార్, రెజ్లింగ్ ఇంచార్జ్ కోచ్ సిరపురపు మహేష్, కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్**

గార్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త:



రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కో రైతుకు మూడు నుండి నాలుగు బస్తాల యూరియా పంపిణీ చేయాలని, యూరియా పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో కొరత రాకుండా ముందస్తుగా నిల్వ చేసుకోవాలన్నారు. రైతు సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే బిఆర్ఎస్ పార్టీ తరుపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శిలంశెట్టి రమేష్, రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరమును ప్రారంభించిన పుల్లూరి శ్రీనివాస్

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త




విశ్వబంధుత్వ, రాజయోగిని ప్రకాశమణి దాది 18వ పుణ్యస్మృతి దినోత్సవం సందర్భంగా బ్రహ్మ కుమారీస్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంకు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరంను ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి మరొకరికి ఇవ్వగల అత్యంత విలువైన బహుమతి రక్తం అని, రక్తదానం చేయడం వల్ల ఇతరులకు కొత్త జీవితాన్ని ఇవ్వగలరని, ఒక నిండు జీవితాన్ని రక్షి ంచగలరని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం కొరకు ముందుకు రావాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ నర్సంపేట నిర్వాహకులు శివ జ్యోతి గారు, డా. ప్రభాకర్, దూల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా

గార్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టిఎల్ఎం) మేళ నిర్వహించగా ఎంఈవో వీరభద్రం ప్రారంభించారు. మండలంలో జరిగిన టిఎల్ఎం నుండి తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టు నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులను నేడు జిల్లాలో జరిగే టిఎల్ఎం మేళాకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేళాలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, స్వరూపరాణి, ఉపాధ్యాయులు, సీఆర్పిలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి

గార్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై పాడి గేదె మృతిచెందిన సంఘటన మండలంలోని బుద్దారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సంబంధిత యజమాని గౌని ముని, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోజులాగే ఇంటి నుండి మేతకు వెళ్లి గడ్డిమేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిందన్నారు. పాడిగేదె విలువ సుమారు లక్ష రూపాయల విలువ చేస్తుందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నర్సింహులపేట ఆగస్టు 25, ప్రభాత వార్త



పరిసరాలు పరిశుభ్రత అందరి బాధ్యత అని జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి భూక్య నగేష్ నాయక్ అన్నారు సోమవారం మండలంలోని పెద్దనాగారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి లచ్చు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పర్యావరణ పరిరక్షణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేటి నుంచి వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని సహజ సిద్ధమైన రంగులు వాడడం ద్వారా గాలి నీరు నేల కాలుష్యం కాకుండా జాగ్రత్త పడాలని రేపటి భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు చేసిన వారు అవుతామన్నారు. ఉపాధ్యాయులు సికందర్ నరసింహారెడ్డి వెంకటేశ్వరరావు రాజు బాలు మహేశ్వరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గూడూరులో బిజెపి ర్యాలీ

*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*

గూడూరులో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ నాగభవానికి అందజేసారు. పార్టీ జెండాలతో ప్రధాన రహదారిపై తహసిల్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ నిర్వహించి నినదించారు. మండలంలో పారిశుద్యం, డ్రైనేజి వ్యవస్థ, వీధి లైట్ల నిర్వహణ సరిగా లేదని, స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని బిజెపి నాయకులు తన మెమోరాండంలో పేర్కొన్నారు. యాసంగి వడ్లకు రైతులకు ఇవ్వాల్సిన బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన మందులు లేక, వైద్యులు లేక సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రంలో కళాశాల హస్టల్‌ను ఏర్పాటు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఇళ్లు మంజూరు చేయాలని, ఈ పథకాన్ని ప్రధాన మంత్రి



ఆవాస్‌యోజన పేరుతో నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు గుగులోతు రాంబాబు, చెల్పూరు వెంకన్న, మెరెడ్డి సురేందర్, గడ్డం అశోక్, మేర్గు మల్లయ్య, నాగరాజు, లక్ష్మణ్, జి మల్లేష్, భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత బక్కయ్య మృతి

*గంగారం ఆగస్టు 25 ప్రభాతవామ్తులుగు*

నియోజకవర్గం గంగారం మండల కేంద్రంనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత బక్కయ్య సోమవారం ఉదయం తెలవారు జాముున వారి స్వగృహా2 గంగారం లో అనారోగ్యం తో మృతి చెందాడువిషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య  మరియు గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వెంటనే పార్టీ నాయకులతో కలిసి  వెళ్లి చింత బక్కయ్య పార్దివ దేహానికికాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూల మాలవేసి కాంగ్రెస్ పార్టీ తరుపున ఘనంగా నివాళిర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు

## ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18వేలు ఇవ్వాలని  కలెక్టరేట్ ముందు ధర్నా.

*ఆగస్టు 25,  ప్రభాతవార్త,  సుబేదారి*

:ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఈరోజు హనుమకొండ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమ జరిగింది. అంతకు ముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు ఆశాలు ప్రదర్శనగా వచ్చారు. ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఆశాల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు..ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని,ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ,ఏఎన్సిల టార్గెట్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, పారితోషకంలో లేని పనులను ఆశాలతో చేయించరాదని కోరారు కేంద్రక ప్రభుత్వం పెంచిన పారితోష్కాలను యధావిధిగా రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం




ఆశాల చేత వెట్టిచాకిరి చేపిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నెల నెల వేతనాలు సక్రమంగా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఆశాలపై పరిభారాన్ని తగ్గించాలని ఆయన కోరారు ఫిక్స్డ్ వేతనం పని భారం తగ్గింపు కోసం సెప్టెంబర్ ఒకటవ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశా వర్కర్లకు రాగుల రమేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా నాయకులు కే పద్మ. సిహెచ్ రాజేశ్వరి, యాకూబీ,ఈ.శోభ, శ్రీవాణి, సంధ్య, పుతిలి, సునీత, రజిత,కల్పన, రమ,పద్మ,నవమని, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు హైస్కూల్‌లో టిఎల్ఎం మేళా

*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*



స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి (టిఎల్ఎం) ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేళాను ఎమ్మీఓ రవికుమార్ ప్రారంభించారు. మండలానికి చెందిన 30 మంది ఉపాధ్యాయులు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించిన బోధన అభ్యసన సామాగ్రిని ఈ మేళాలో ప్రదర్శించారు. ఇందులో నుండి గుండెంగ, భూపతిపేట, అప్పరాజుపల్లి, బొద్దుగొండ, అయోధ్యాపురం, పాటిమీదితండా, బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం, కోబల్‌తండా, మదనాపురం పాఠశాలల ఉపాధ్యాయులు ప్రదర్శించిన అత్యుత్తమ ఎగ్జిబిట్లను పదింటిని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు ఎమ్మీఓ తెలిపారు. ఈనెల 26న అనంతారం మాడల్ స్కూల్‌లో జరిగే జిల్లా స్థాయి మేళాలో వీటిని ప్రదర్శిస్తారని తెలిపారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల అభ్యసనకు సంబంధించి అతి తక్కువ ఖర్చుతో తయారు చేసిన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించారని ఆయన తెలిపారు. మేళాలో ప్రదర్శించిన అభ్యసన సామగ్రిని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సత్యనారాయణ, సుజాతలతో పాటు మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కే డి సి లో  మైక్రో బయాలజీ జాతీయ సెమినార్ కరపత్రిక ఆవిష్కరణ“

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 25 :*

కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండలో తేదీ 12 సెప్టెంబర్ 2025న జరగబోయే మైక్రో బయాలజీ ఒకరోజు జాతీయ సెమినార్ కరపత్రాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం వైసు చాన్సులర్ ప్రొఫెసర్ కే ప్రతాపరెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ లు ఆవిష్కరించారు మైక్రో బిఎల్ ఫ్రంట్ టైర్స్ హార్మోసింగ్ జీనోమిక్స్ సింథటిక్ బయాలజీ అండ్ మైక్రోబయోమ్ ఇన్నోవేషన్ అనే అంశంపై జాతీయ సదస్సు ఏర్పాటు చేసినట్లు సదస్సు కన్వీనర్ డాక్టర్ పి పల్లవి తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరియు కాకతీయ విశ్వ విద్యాలయ పరిధిలో ఈ అంశంపై జాతీయ సదస్సు నిర్వహించడం ఇదే ప్రధమమని, ఇందుకు



సదస్సు నిర్వహకురాలు డాక్టర్ బి పల్లవిని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ మరియు అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్  ప్రిన్సిపాల్ కే. రజనీలత, ఐక్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనాథ్, కాకతీయ యూనివర్సిటీ మైక్రో బయాలజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ ముంజం శ్రీనివాస్, డాక్టర్ జై చిన్న,డాక్టర్ వాసం శ్రీనివాస్ మరియు డాక్టర్ డి వెంకన్న డాక్టర్ టి యుగంధర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యోగా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. హరి

*ఆగస్టు 25, ప్రభాతవార్త, హన్మకొండ*



:యోగా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని నిట్ ప్రొఫెసర్ హరి అన్నారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగాసన పోటీలు అసోసియేషన్ కార్యదర్శి పి రాము ఆధ్వర్యంలో ఏషియన్ మాల్ పక్కన గల సాయిబాబా టెంపుల్ లో నిర్వహించారు .ఈ యోగాసన పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 300 మంది యోగ క్రీడాకారులు పాల్గొని తమ యోగా క్రీడలను ప్రదర్శించారు . ఉత్తమ ప్రదర్శనను చూపించిన క్రీడాకారులకు గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హరి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించి జిల్లా పేరు మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, జీవన్, రాహుల్, కార్తీక్, ప్రపుల్ల కుమార్, శోభ, సరళ, శారద, లత, మహిపాల్, రాజేందర్ వివిధ పాఠశాలకు సంబంధించిన వ్యాయామ ఉపాధ్యాయులు, యోగా ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి

*బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ అక్రమాలకు పాల్పడే దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిఎన్ పీ. వర్గీస్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది ఆస్పత్రి అధికారుల పేర్లు దుర్వినియోగ పరిచే విధంగా పాల్పడుతున్న విషయం ఎయిమ్స్ సంస్థ అధికారుల దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రజలను అప్రమత్తం, జాగ్రత్త పరిచే విధంగా పలుమార్లు పలు ప్రకటనలు, నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో అన్ని నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్టు పద్ధతి నియామకాలు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగ నియామకాలపై ఎయిమ్స్ వెబ్ సైట్ లో, వార్తాపత్రికల ద్వారా తెలపడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవనీతి అయిన దేశానికి విఘాతం అని అన్నారు. అవినీతికి పాల్పడే వారిపట్ల, అవినీతిని ప్రోత్సహించే వారి పట్ల బాధ్యతాయుత పౌరులుగా జాగ్రత్తగా ఉండి వాటి నిర్మూలన కోసం కృషి చేయాలని అన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి పట్ల, అధికారుల పేరు దుర్వినియోగ పరిచే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజలకు, సమాజానికి, దేశానికి సేవ చేయడంలో ముందంజలో ఉండే ఎయిమ్స్ బీబీనగర్ జాతీయ ప్రస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## బొద్దుగొండ రోడ్డు పనులు పూర్తి చేయాలి

*గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త*




మండలంలోని బొద్దుగొండ వద్ద అస్తవ్యస్తంగా ఉన్న జాతీయ రహదారి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్ డిమాండ్ చేసారు. బొద్దుగొండ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై కొంతమేర రోడ్డు వేసే పనిని నిలిపివేసారని, దీని వల్ల పలు వాహన ప్రమాదాలు జరిగి అధృష్టవశాత్తు ప్రాణాలతో బటయపడుతున్నారని అన్నారు. ఈ రోడ్డు వద్ద నెమ్మదిగా వెళ్లండటూ బోర్డు పెట్టారని ఇలా ఎంతకాలం ఈ బోర్డు చూస్తూ ఈ రోడ్డుపై ఇబ్బందికర ప్రయాణం చేయాలని ఆయన ప్రశ్నించారు. రెండు వైపుల నుండి వేగంగా వచ్చే వాహనదారులు గుంతలమయంగా ఉన్న రోడ్డు వద్దకు రాగానే సడన్‌బ్రేకులు వేయాల్సి వస్తున్నదని, దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా రోడ్డుకు ఇరువైపులా గుంతలమయంగా ఉన్న రోడ్డుకు కొద్ది దూరంలో పెట్టలేకపోయారని, దగ్గరికి వచ్చేంతవరకు బోర్డు కూడా కనిపించడం లేదని అన్నారు. గోతులమయంగా మారి వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్న జాతీయ రహదారిని వెంటనే సరి చేయాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో పెద్దెత్తున ఆందోళన చేపడతామని రవీందర్ అన్నారు.

# ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

- విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి
- మండపాల్లో సీసీకెమెరాలు ఏర్పాటుచేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కలెక్టర్ కార్యాలయంలో వినాయకచవతుర్ధి సందర్భంగా ఈనెల 27 నుండి సెప్టెంబర్ 6వరకు 11రోజులపాటు ఉత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టేందుకు సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బెన్షాలోమ్, పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్‌తో ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సంబంధిత అధికారులకు పలుసూచనలు జారీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో వినాయక చతుర్ధి, నిమజ్జనం వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ముందుగా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత



అధికారులతో సమావేశాలు ఏర్పాటుచేసి విధులను కేటాయించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు బారికేడ్స్ పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని, విద్యుత్‌శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదలశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద పోలీస్ అధికారులు భద్రతను పెంచాలన్నారు. నిమజ్జనం రోజున గణేష్‌విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు తరలించే వాహనాల పర్యవేక్షణ చేపట్టాలని ఆ ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రూట్‌మ్యాప్‌ను ముందుగా సిద్ధంచేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అగ్నిమాపకశాఖ అగ్నిమాపక వాహనంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పోలీస్‌శాఖ తరపున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డిసిపి రాజమహేంద్ర నాయక్ తెలిపారు. మండపాలవద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా కృషి చేయాలన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు. సమావేశంలో జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొమరయ్య, డి.పి.ఓ. స్టేషన్ఘన్పూర్ .ఎ.సి.పి. భీమ్‌శర్మ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ స్వరూప, వైద్యశాఖ అధికారి మల్లికార్జున్‌రావు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్,కాలేజిలో కలెక్టర్ తనిఖీలు

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ బాలికల కళాశాల, మండల పరిషత్ పాఠశాల గుమ్ముడూరులో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. వసతిగృహం, కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహాల్లోని విద్యార్థిని విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలకు సబ్జెక్టుల వారిగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు. డిజిటల్ క్లాసులు ఏఐ ద్వారా విద్యాబోధనలు అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని సూచించారు. విద్యతోపాటు క్రీడా అంశాల్లో మెళకువలు నేర్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాల్లో రోజువారి కార్యక్రమంలో భాగంగా వసతి గృహాలను విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డిసిఓ జాక్లిన్, సంబంధిత ఉపాధ్యాయులు ఉన్నారు.

# నిరంతర కృషి, లక్ష్య సాధనతోనే జిల్లాకు గౌరవం

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-అధికారులకు, సిబ్బందికి అవార్డుల ప్రదానం..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నిరంతర కృషి, కేటాయించిన లక్ష్య సాధనకు కృషి చేయడం ద్వారా మన జిల్లాకు గౌరవం లభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వెనుకబడిన జిల్లాల ప్రగతికి నీతి ఆయోగ్ ప్రకటించిన యాస్పిరేషన్ బ్లాకు సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో మన జిల్లాకు రాష్ట్ర స్థాయిలో సిల్వర్, బ్రాన్జ్ మెడల్స్ సాధించిన సందర్భంగా అధికారులకు, సిబ్బందికి అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నామని, ఇదే కృషి కొనసాగిస్తే బంగారు పతకం వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పని చేసిన సిబ్బందిని, అధికారులను అభినందించారు. మన జిల్లా యాస్పిరేషన్



నుండి ఇన్స్పిరేషన్ జిల్లా కావాలని ఆయన తెలిపారు. నీతి ఆయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై నూరు శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. పలిమెల, మహా ముత్తారం మండల బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాకులలో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. నీతి ఆయోగ్ బృందాలు చేసిన సమీకరణాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో మన జిల్లా ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపు అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేశారని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. అవార్డు మనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఆ దిశగా ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చన్నారు. భవిష్యత్తులో జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయా విభాగాల అధికారులకు సిబ్బందికి మేమెంటోలు, ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబూరావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీఈఓ రాజేందర్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, మహదేవపూర్ ఐసీడీఎస్ సీడీపీఓ ఆర్.రాధిక రెడ్డి, ఆయా బ్లాకు మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫించను చెల్లింపులో కొత్త పద్ధతి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-ముఖ గుర్తింపు ద్వారానే ఫించన్ పొందే అవకాశం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలోని పింఛన్ గ్రహీతలు ఇకపై బయోమెట్రిక్ ఆధారిత ఇబ్బందులు లేకుండా, తాము ఎక్కడ ఉన్నా సులభంగా ముఖ గుర్తింపు ద్వారా పించను పొందే అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో పోస్టు మాస్టరులకు పింఛను ఇవ్వడానికి అవసరమైన 89 ముఖ గుర్తింపు పరికరాలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు తదితర పింఛనుదారులకు ఇది ఎంతో ఉపయుక్తమని ఆయన అన్నారు. పించను చెల్లింపులో కొత్త పద్ధతిని ప్రారంభించామన్నారు. పౌరుల సౌకర్యార్థం ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నేషన్) ఆధారంగా పించను చెల్లింపుకు ఉపయోగించే ఆధునిక పరికరాలు వినియోగించనున్నట్లు తెలిపారు. సాంకేతికతన వినియోగించడం ద్వారా పింఛను చెల్లింపులలో పారదర్శకత, వేగం పెరుగుతుందన్నారు. ముఖ గుర్తింపుతో పింఛను అందించగలిగే ఈ పరికరాలు జిల్లాలో ప్రతి పింఛనుదారునకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ బాలకృష్ణ, ఆర్డిఓ రవి పాల్గొన్నారు.

# పెండింగ్‌లోని స్కాలర్షిప్.. ఫీజురియాంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ రాక విద్యార్థులు తీవ్రఇబ్బందులు గురవుతున్నారని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజలకు సేవ చేయకుండా ఢిల్లీ పెద్దలకు సద్దులు మోస్తు



ప్రభుత్వం దిగజారిపోయిందన్నారు. ఈసంవత్సర రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు 7%కేటాయించి విద్యావ్యవస్థను అవహేళన చేయడం జరిగిందని, విడుదల చేయవలసిన 8312కోట్ల రియంబర్స్మెంట్ బకాయిలను కూడా కనీసం విడుదల చేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, శివాజీ, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఫణీంద్ర, చరణ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే అవకాశాలు సాధ్యం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ఐక్యత తోనే అవకాశాలు సాధ్యం అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ బి.సి.సెల్ సంచాలకులు డాక్టర్ సతీష్ అధ్వర్యం లో, ఆడిటోరియంలోని సెల్ ప్రాంగణంలో రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వర్ ప్రసాద్ (బి.పి.మండల్) 107వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బి.పి.మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులలో సామాజిక స్పృహ ఉండాలన్నారు. ఆయనను, ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్రారాజు, సోషియాలజీ విభాగ అధిపతి డాక్టర్ కే.అయిలయ్య, ఎం.స్వర్ణలత, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, పొలిటికల్ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ ఎస్. వెంకటయ్య, డాక్టర్ జి.కృష్ణయ్య, డాక్టర్ శేషు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఫిరోజ్ బి.పి.మండల్ జీవిత చరిత్రను తెలియచేశారు.

# వినాయక వేడుకలకు పటిష్ఠమైన భద్రత చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వినాయక చవితి వేడుకల సందర్భంగా విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నవరాత్రుల అనంతరం నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈ నెల 27వ తేదీ వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాలు ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలపై ఐడిఓసి కార్యాలయంలోరెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి, వైద్య, దేవాదాయ, అగ్నిమాపక, విద్యుత్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి పండుగ వేడుకలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండపాలకు విద్యుత్తు సరఫరాకు, మైకు ఏర్పాట్లుకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలని సూచించారు. లూజు విద్యుత్తు వైర్లు వాడరాదని, ఎంసిబి వేయాలని, వేలాడే విద్యుత్తు తీగల నుండి వైర్లు ఏర్పాటు ద్వారా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. మండపాల వద్ద వ్యర్థాలు వేసేందుకు అనువుగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్తు తీగల క్రింద విగ్రహాలు ఏర్పాటు వల్ల విద్యుత్తు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణంలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు, నిమజ్జన ఉత్సవాలు జరగాలని అన్నారు. నిమజ్జన రోజున అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో. పాటు మహాదేవపూర్, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబా ఉండాలని తెలిపారు. అత్యవసర సేవలకు అంబులెన్స్ సేవలు వినియోగించడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం వద్ద విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. అన్ని మండలాలలో నిమజ్జనానికి నీటి వనరులను గుర్తించాలని, నిమజ్జనం చేయడానికి అనుమతి ఉన్న ప్రదేశంలో నిమజ్జనం చేయాలని తెలిపారు. గణేష్ శోభా యాత్ర సందర్భంగా క్రమ సంఖ్యలో వెళ్ళడానికి అనువుగా నంబర్లు కేటాయించాలన్నారు. మండపాల ఏర్పాటును పోలీస్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా రహదారుల పై గుంతలకు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో గతంలో కూడా సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగాయని, ఈ దఫా అదే స్ఫూర్తితో మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్తు, క్రేన్లు, మంచినీరు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, విజయలక్ష్మి ,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణిలో 53దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలనిజయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులనుఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలతో ప్రజలు 53 దరఖాస్తులు అందచేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అందచేసిన వినతులను పారదర్శకంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించి నివేదిక అందచే యాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన 53 దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, విజయలక్ష్మి , ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి గణపతులను, మట్టి పతులు పూజించాలన్న వాల్ పోస్టర్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన ప్రజలకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగకు 4 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్. విజయలక్ష్మి , డీఆర్డీఓ బాలకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఎఈ సుభాష్ నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహల్లో పటిష్ట పర్యవేక్షణ చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత పరిశీలనకు ప్రత్యేక, పోలీస్, క్లస్టర్ అధికారులు పటిష్ఠ పర్యవేక్షణ చేయలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ శాఖల విద్యార్థుల సంక్షేమం, భోజన నాణ్యత రక్షణ తదితర అంశాలపై విద్యా, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 61 మంది ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, పోలీస్ అధికారులు విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం, ఆహార నాణ్యత పరిశీలన చేయాలని తెలిపారు. మెనూ పాయించకపోయినా, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసినా కఠిన చర్యలకు సిఫారసు చేయాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులకు బోధనలోనే సృజనాత్మకతతో ప్రయోగాలు చేసి వారిలోని నైపుణ్యాలను వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే పౌరులు గా తీర్చి దిద్దాలని అన్నారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే కర్తవ్యాన్ని ఉపాధ్యాయులు గౌరవంగా భావించాలని, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే నిజమైన ఉపాధ్యాయ ధర్మమని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గురువులు తమ బోధన విధానంలో కొత్త పద్ధతులు, సరికొత్త ఆవిష్కరణలను అవలంబించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మీద ప్రయోగాలు చేయడం ప్రమాదకరమని హెచ్చరించిన కలెక్టర్, వారికి మానసిక, శారీరక, విద్యా పరమైన పరిపూర్ణతను అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఐటీవల జిల్లాలో జరిగిన సంఘటన పట్ల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, ఆహార భద్రతకు చర్యలు చేపట్టామన్నారు. హాస్టళ్లకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే నియమించామని వారితో పాటు పోలీస్ పర్యవేక్షణను పెంచి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. క్లస్టర్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య భద్రతను కాపాడాలని ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఆహారం, మంచినీటి నాణ్యతపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్. విజయలక్ష్మి , డీఈఓ ముద్రమళ్ల రాజేందర్, ఆర్డిఓ రవి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు

# మండల్ కమిషన్ సిఫారసుల అమలుతోనే సామాజికన్యాయం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండల్ కమిషన్ సిఫారసులతోనే ఇతర వెనకబడిన తరగతులకు కేంద్ర విద్యాఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతి అభిప్రాయం వ్యక్తంచేశారు. డాక్టర్ తిరునహరి శేషు ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన బీపీ మండల్ 107వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ రెండవ వెనుకబడిన తరగతుల చైర్మన్‌గా మండల్ కమిషన్ సిఫారసుల మేరకే ఓబీసీలకి కేంద్ర విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధ్యమైనాయన్నారు. మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారంగా కేంద్ర విద్యా ఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి కానీ కేంద్ర విద్యా ఉద్యోగల లో ఓబీసీలకు రిజర్వేషన్లు 22శాతానికి మించి దక్కటం లేదన్నారు. బీసీ నాయకులు డాక్టర్ తండు నాగయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఈ ఏడు దశాబ్దాల కాలంలో కాక కలేల్కర్ కమిషన్ రిపోర్ట్ కానీ మండల్ కమిషన్ రిపోర్ట్ కానీ జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్ట్‌లను అమలు చేయటానికి ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం వలన ఓబీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. బిసి నాయకులు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ మాట్లాడుతూ జనగణలో భాగంగా జాతి ఆధారిత కులగణన జరగాలని కాక ఖలేల్కర్ కమిషన్ మండల్ కమిషన్ల సిఫారసు చేసినా ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవటానికి ప్రభుత్వాలకు ఏడు దశాబ్దాల సమయం పట్టిందంటే ఓబీసీల అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రభుత్వాల వైఖరి తేటతెల్లమవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ వెన్నంపల్లి విజయకుమార్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ దాసు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రమేష్, డాక్టర్ స్వామి, డాక్టర్ జయప్రకాశ్, డాక్టర్ తాళ్లపల్లి, సంజీవ్, డాక్టర్ సదానందం, డాక్టర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధికారులను సన్మానించిన జిల్లా కలెక్టర్

మహముత్తారం/మహదేవపూర్, ఆగష్టు 25, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయిలో నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్(సంపూర్ణత అభియాన్) కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహముత్తారం మండలాలకు విద్య, వైద్యం, న్యూట్రీషన్, వ్యవసాయం,




మౌళిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధిలో భాగంగా సిల్వర్ మెడల్‌లు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా మండల అధికారులను ప్రశంసా పత్రాలు, మెడల్‌లనుసోమవారం అందించినట్లు తెలిపారు. అందుకున్న వారిలో ఎంపీడీఓలు ప్రకాష్ రెడ్డి, ఎం.శ్రీనివాస రావు, ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్, గడ్డం అనూష, మెడికల్ ఆఫీసర్‌లు కళ్యాణీ, సందీప్, దీప్తి, ఎంఈఓ వెంకటరాజు, ఏఎన్‌శ్రీంలు బ్యుల, ప్రశాంతి, శ్రీలత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివరాణి, వీణ, నాగరాణి, ఏపిఎం మాధవి, మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్ల, ఆశావర్కర్‌లను సన్మానించారు.

## శభాష్ శ్రీనిక..

**-37సెకండ్లలో అలవోకగా 29 రాష్ట్రాల పేర్లు**

**వాటి రాజధానులు చెప్పేస్తున్న చిన్నారి**

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 25, ప్రభాతవార్త



చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహించగలిగితే వారు అద్భుత ఫలితాలు సాధిస్తారంటారు నిపుణులు.. అలాంటి ప్రతిభనే ప్రదర్శిస్తూ ఔరా అనిపిస్తుంది ఓ చిన్నారిని.. దేశంలోని 29 రాష్ట్రాల పేర్లు, వాటి రాజధానుల పేర్లను సైతం అలవోకగా చెప్పేస్తూ ఎంతో అబ్బురపరుస్తుంది.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ కాలనీకి చెందిన చేని మోనిక-శ్రీనివాస్ దంపతుల ప్రథమ పుత్రిక చేని శ్రీనిక.. జిల్లా కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ క్రియేటివిటీ పాఠశాలలో యూకేజీ విద్యనభ్యసిస్తోంది. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహంతో తన మేధోశక్తికి పదను పెడుతోంది. కేవలం 37 సెకండ్లలో మాత్రమే దేశంలోని 29 రాష్ట్రాల పేర్లు వాటి రాజధానుల పేర్లు తికమక అడిగిన సైతం ఇట్టే చెప్పేస్తూ ఆకట్టుకుంటుంది. పాఠశాలలో సైతం వివిధ రకాల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఉపాధ్యాయుల నుంచి ప్రశంసలు అందుకుంటుంది. ఇదివరకు క్యాబినెట్ మినిస్టర్ల పేరు, వారి శాఖ చెప్పి గోల్డ్ మెడల్ తన సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె ప్రదర్శిస్తున్న తెలివితేటలకు ప్రశంసలు వెలువెత్తుతున్నాయి.

## కాళేశ్వరంలో నేడు మట్టి గణపతుల పంపిణీ

కాళేశ్వరం, ఆగస్టు 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయంలో నేడు ఉదయం 10:30నిమిషాలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆలయ ఈఓ ఎస్.మహేష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఇట్టి పంపిణీ కార్యక్రమంను చేపట్టడం జరిగిందన్నారు. కావున భక్తులు, కాళేశ్వరం గ్రామస్థులు మట్టి గణపతి విగ్రహలను తీసుకు వెళ్లి పూజించుకోవాలని కోరారు.

## ఖననం చేసిన శవానికి పోస్టుమార్టం

మల్హర్‌రావు, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన వేల్పుల వెంకటేష్(46) అనే వ్యక్తి ఈనెల 17న మృతి చెందడం జరిగింది. అట్టి వ్యక్తి యొక్క మరణంపై కుటుంబ సభ్యులు, ఎలాంటి అనుమానం లేక పోవడంతో ఈనెల 18వ తేదీన అంత్యక్రియలు(పూడ్చి పెట్టడం) నిర్వహించారు. అయితే వెంకటేష్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో పనికి వెళ్లిన చోట విద్యుత్ షాక్ గురైనట్లు గ్రామంలో ప్రచారం సాగడంతో మృతుడి భార్య రాజేశ్వరి తన భర్త మరణంపై అనుమానం ఉందని ఈ నెల 21న కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అట్టి ఫిర్యాదుపై సోమవారం పూడ్చి పెట్టిన వెంకటేష్ మృతదేహాన్ని వెలికితీసి తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో కేఎంసీ డాక్టర్‌లు నవీన్ కుమార్, జితేందర్‌లు రీపోస్టుమార్టం నిర్వహించినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన..

మల్హర్‌రావు, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సిఆర్ఆర్ నిధుల కింద 12 లక్షల రూపాయల నిధులతో మంజూరైన అంగన్వాడీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి ముగ్గు పోయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి భవనానికి నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రుద్రారం గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రగిరి సంపత్, పిఏసిఎస్ డైరెక్టర్ సంగెం రమేష్, మాజీ వార్డ్ మెంబర్ మూడెత్తుల రమేష్ టేకం బుచ్చయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్, దుదిల్ల సత్యం, పోల్ తిరుపతి, రమేష్ కొమ్మెర, గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు స్వభావత్, కిషన్, గాదె రామ్, కోమ్మర స్వామి, చంద్రగిరి రామయ్య, కూచన సమ్మయ్య, మంచినీల్ల సమ్మయ్య, బుర్ర సమ్మయ్య, మంచినీళ్ల రవి, టేకం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారాస నుండి అల్లాఉద్దీన్ సస్పెన్షన్

మహముత్తారం, ఆగస్టు 25, ప్రభాతవార్త



మహముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, పిఏసిఎస్ డైరెక్టర్ మహమ్మద్ అల్లాఉద్దీన్‌ను భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ మహాముత్తారం మండల కన్వీనర్ మార్క రాము గౌడ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. పదేపదే పార్టీ వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడుతుండడంతో క్రమశిక్షణ రాహిత్యంతో పార్టీ చూస్తూ ఊరుకోలేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## బాధ్యులను ఉద్యోగం నుంచి తొలగించాలి

**-డిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్**

మహముత్తారం, ఆగస్టు 25, ప్రభాతవార్త



గత రెండు రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో త్రాగే నీటిలో విషం కలిపిన సంఘటనకు బాధ్యులైన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్. అశోక్, ఏ.తిరుపతిలు డిమాండ్ చేశారు. సంఘటన జరిగిన రోజు జిల్లా శాఖ పక్షాన వంద పడకల ఆసుపత్రిలో చేరిన 13 మంది విద్యార్థులను పరామర్శించి పూర్వపరాలను తెలుసుకున్న తర్వాత మాట్లాడుతూ..అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో గత కొంత కాలం నుండి ఉపాధ్యాయులలో మనస్పర్థలు పెరిగి ఏదో ఒక సంఘటన చేసి ఆ నేరాన్ని వ్యతిరేక వర్గం మీద నెట్టి ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశంతో సదరు టీచర్ ఈ పని చేసినట్టుగా అవగతం అవుతుందని పేర్కొన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన ఉపాధ్యాయుడు ఒక్కరే కాదని ఇతనికి తోడుగా ఇంకా కొంతమంది ఉండి ఉంటారని వారిని కూడా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో వాతావరణం సరిగా ఏర్పడాలంటే ఈ దోషులను వెంటనే తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని, అదేవిధంగా పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని, పాఠశాలలో సరిపడే ఉపాధ్యాయులు లేరని వారిని కూడా నియమించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ కూడా కడు పేదరికం నుండి వచ్చే వారే కాబట్టి గురుకుల పాఠశాలకు ఉండాల్సిన సదుపాయాలు అన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో మహాదేవపూర్, మహాముత్తారం, కాటారం మండలాల ప్రధాన బాధ్యులు ఎం.మధు, విజయ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## అంతా నా ఇష్టం అంటున్న అధికారపార్టీ నాయకుడు

**-ముదిరాజ్‌ల కమ్యూనిటి భవనాన్ని ఆక్రమించిన**

**-వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి**

**-ఎంపిడివోకు వినతి**

చిన్నగూడూరు, ఆగస్టు25, ప్రభాతవార్త:

మండలంలోని జయ్యారం గ్రామంలో ముదిరాజ్‌ల భవనాన్ని ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం సభ్యుడు గోళ్ళ యాకన్న కోరారు. సోమవారం ఎంపిడివోకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని జయ్యారం గ్రామంలో గత ఏడు సంవత్సరాల క్రితం ముదిరాజ్‌ల కుల కమ్యూనిటి హాల్‌ను నిర్మించగా గ్రామానికి చెదిన కుల సభ్యుడు వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా సంఘం భవనాన్ని ఆక్రమించి అందులో నివాసం ఉంటున్నాడన్నారు. గ్రామానికి చెందిన కుల సంఘం సభ్యులు అనేకసార్లు చెప్పినా మా మాటలు పట్టించుకోకుండా అంతా నా ఇష్టం అన్న చందంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ముదిరాజ్ కుల సంఘానికి చెందిన భవనాన్ని ఖాళీ చేయించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సంఘం భవనాన్ని సంఘానికి అప్పగించాలని డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ నుండి బిజెపిలోకి వలసలు

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు25,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి శివారు లక్ష్మాతండాలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సోమవారం మండల అధ్యక్షులు మహిందర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి వారు నిరంతరం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యాంసుందర్ శర్మ, జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో వీరన్న, వెంకన్న, గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

### -డియంహెచ్‌వో రవిరాథోడ్

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు25,ప్రభాతవార్త:



పిల్లల్లో శారీరక, మానసిక, అభివృద్ధి సంబందిత సమస్యలను ప్రాథమిక దశలోన గుర్తించి చికిత్స అందించే లక్ష్యంగా రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం పనిచేస్తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ సెంటర్, అసంక్రమణ వ్యాదుల చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అసంక్రమిత వ్యాదుల చికిత్స క్లీనిక్‌లో మధుమేహం, రక్తపోటు, గుండెసంబందిత వ్యాదులు, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాదులను త్వరితగతిన గుర్తించి సమగ్ర వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడం, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు తగ్గించవచ్చని అన్నారు. అనంతరం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే విధంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ జగదీశ్వర్, కొ ప్పు ప్రసాద్, డాక్టర్ సతీష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిక్షణ అందరి బాధ్యత

### -అధనపు రెవెన్యూ కలెక్టర్ కె.అనిల్‌కుమార్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగాణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహస్వామి, వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సైంటిస్ట్ శ్రీకాంత్, కృష్ణవేణి, శివభాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## రైతులకు సకాలంలో యూరియా అందజేయాలి

### -మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు25,ప్రభాతవార్త:

వ్యవసాయ సీజన్ అదును దాటిపోతున్నందున ప్రభుత్వం సత్వరమే స్పందించి రైతులకు సకాలంలో యూరియా అందజేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సొసైటి కేంద్రం వద్ద రైతులతో కలసి ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నంపెట్టే రైతు రొడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ పదేండ్ల కాలంలో ఏనాడు యూరియా కొరత రాలేదని, రైతులు రోడ్కెక్కిన దాఖలాలు లేవన్నారు. గత పదేండ్లలో లేని కొరత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎలా వచ్చిందని మండిపడ్డారు. వేలమంది రైతులు చెప్పులను క్యూలో పెట్టి ఎండలో పడిగాపులు గాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియా అందించాలని అదేవిధంగా కాళేశ్వరం నీరు కూడా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు.

### మండల వ్యవసాయ అధికారి శ్రీధర్

ములుగు, ఆగస్టు 25 ప్రభాతవార్త :



అర్హులైన రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని మల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ తెలిపారు.ఎస్సీ ఎస్టీ మహిళా, చిన్న మరియు సన్నకారు (5ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50!! సబ్సిడీ వుంటుందనీ. పెద్ద కారు రైతులకు 40!! సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు.వ్యవసాయం చేస్తు, ఇప్పటి వరకు యాత్రియాకరణలో లబ్ధి పొందని రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది ఆయన తెలిపారు.బ్యాటరీ/చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రయెర్స్, రోటవేటర్స్, బ్రష్ కటర్, కల్టివేటర్ ఎంబి ప్లావ్,కేజీ వీల్స్ ఇతర పరికరాలురోటవేటర్స్/కల్టివేటర్స్, ఎం బి ప్లావ్, కేజీ వీల్స్ కావల్సిన రైతులు ట్రాక్టర్ యొక్క ఆర్ సి రైతు పేరున తప్పనిసరిగా ఉండాలనీ అన్నారు.అప్లికేషన్ ఫారంపట్టదార్ పాస్ పుస్తకం (జిరాక్స్ )ఆధార్ కార్డు జిరాక్స్ ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ ధ్రువ పత్రాలు సమర్పించాలని తెలతెలిపారు. లబ్ధి దారుల ఎంపిక తరువాత సంబంధిత పరికరం సరఫరా చేసే కంపనీ పేరున డిడి తియ్యాల్సి వుంటుందనీ ఆయన తెలిపారు.

## పేదలకు సేవలందిస్తున్న మడేపూర్ణిమ

### నర్సాపురం మంకిడి రామయ్య దినకర్మకు హాజరు,,

### గిరిజనులసమస్యలపరిస్కారం లొ ముందడుగు,

### కాంగ్రేసు పార్టీ సీనియర్ నాయకులురాలుగ సేవలు,

మేడారం ప్రభాతవార్త ఆగస్టు 25)



పేదలకు సేవలందించడంలో కాంగ్రేసు నేత మడెపూర్ణిమ ముందుంటుంది. ఈక్రమంలో మండలంలోని నర్సాపురం లొ ఇటీవాల అనారోగ్యంతో మరణించిన మంకిడిరామయ్య దినకర్మను సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆమె హజరయ్యరు.ఈసందర్బంగా ఆమెమాట్లాడుతు జిల్లాలోనీ అన్ని మండలాల్లో పర్యటిస్తు పేదలకు సాయం చేస్తుంది. గిరిజన ప్రజలకు భూసమస్యలు కూడపరిస్కరించుతు ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. ఏగ్రామంలొ గిరిజన కుటుంబాలలో చేదోడు, వాదోడుగా నిలుస్తుందన్నారు. కాంగ్రేసుపార్టీసీనియర్ నాయకురాలుగా నిలిచి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు గిరిజనులు కూడ మడెపూర్ణిమ సేవలపట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలొ బోదెబోయిన నర్సింగరావు. రామసాయం రజిత తదితరులు హజరయ్యారు.

## ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### ఆంటీ ర్యాగింగ్ కమిటీల ఏర్పాటు:

### పసర సి. ఐ. దయాకర్

గోవిందరావుపేట ప్రభాతవార్త.




ర్యాగింగ్ అనేది అత్యంత అవమానుష చర్యని తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్షణం కాదని సి. ఐ.పత్తిపల్లి. దయాకర్ అన్నారు.మండలంలో చల్వాయి గ్రామంలోని కస్తూర్బా గాంధీ,జూనియర్ కాలేజీ, చల్వాయి మోడల్ స్కూల్, గోవిందరావు పేట జూనియర్ కాలేజీ ల లోని యువతకు ర్యాగింగ్ పై, మత్తు పదార్థాలపై,చెడు వ్యసనాలపై ఆకర్షితులు కావద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ దయాకర్ మాట్లాడుతూ, కాలేజీలో చదువుకునే సమయంలో సీనియర్లు,జూనియర్లు అని ర్యాగింగ్ చేసుకోరాదని, అలాగే యువత గంజాయి వైపు మొగ్గు చూపరాదని మత్తు పదార్థాలకు బానిస కాకూడదని,మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠ్యాంశాలు చెప్పే ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిస అవడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తుతాయని, అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని మంచిగా చదువుకొని, భవిష్యత్తులో మంచి ఉద్యోగం తెచ్చుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరినారు. ఒకవేళ యువత ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పసర ఎస్. ఐ. అచ్చు కమలాకర్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మట్టి వినాయకున్ని పూజించడం ఎంతో శ్రేష్టం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల కేంద్రంలో సోమవారం వందన స్కూల్ నందు మట్టి వినాయకుల ప్రాముఖ్యత తెలుపుతూ,మట్టి వినాయకులను తయారు చేస్తూ, వినాయక చవితి పండుగ ప్రాముఖ్యతను పిల్లలకు తెలిపిన ప్రధానోపాధ్యాయులు. డి సంతోష్.సోమవారం నాడు వందన పాఠశాల నందు 27 తేదీన బుధవారం రోజున జరగబోయే వినాయక చవితి ప్రాముఖ్యతను పండగ విశేషాలను పిల్లలకు తెలుపుతూ మట్టి వినాయకుడిని పూజించడం ఎంతో శ్రేష్ఠమని,ప్రతిమల వల్ల కలిగే మంచిని వివరించినారు. భారత దేశంలోనే అతి ముఖ్యమైన పండుగలలో కులమత బేధాలు లేకుండా హిందూ,ముస్లిం,క్రిస్టియన్ అని తారతమ్యాలు లేకుండా చేసుకునే ఏకైక పండుగ వినాయక చవితి పండగ అని ఇలాంటి పండగ దేశంలోనే ఎంతో ఘనత ఉందని విద్యార్థిని విద్యార్థులకు తెలిపినారు. పండగ సమయంలో రంగులు దిద్దిన ప్రతిమలు కాకుండా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే వాడాలని అలా వాడడం వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లదని పిల్లలతో మట్టి వినాయక ప్రతిమలను చేసి పూజలు జరిపించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ముచ్చటగా పాల్గొన్నారు.

## న్యాయవాదులను అభినందించిన జడ్జి

ములుగు, ఆగస్టు 25 ప్రభాతవార్త :



ములుగు జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ నుండి మధ్యవర్తిత్వ శిక్షణ పొందిన నలుగురు న్యాయవాదులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీ.వి.పి.సూర్య చంద్రకళ అభి నం దిం చా రు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కేసుల్లోని ఇరు వర్గాలను సమన్వయపరిచి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ టీ. కన్నయ్య లాల్ , శిక్షణ పొందిన న్యాయవాదులు రంగోజు బిక్షపతి, దామల్ల సుధాకర్, కొండి రవీందర్, మేకల మానస మరియు తదితరులు పాల్గొన్నారు.